

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 72 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 3, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




## ఆచార్య మల్లారెడ్డి ఆరితేరిన

# మోసాలు !

### ఆచార్య మల్లారెడ్డి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
WARANGAL – 506 009

No. 543 /KU/2024

Date: 09-02-2024

To
The District Collector & Magistrate
Hanamkonda District

Sub: KU Buildings Division – Illegal encroachments in KU lands– Request to fix the Physical Boundaries of KU Lands - Reg.

***

Respected Madam,

I would like to bring to your kind notice that, several complaints have been lodged against Mr. John Narsimhulu and his henchmen regarding illegal encroachment in to KU lands in survey No.413 and 414 of P[illegible] (V) through letters mentioned in Annexure-I . Inspite of several complaints Mr. Joh[illegible]ulu and his henchmen are init[illegible] activities by clearing the land and procuring of construction materials and dumping on the site for construction work in the KU land in survey No.413 and 414 of Palivelpula ([illegible]).

Based on the requisition of the KU authorities, the revenue authorities have conducted digital survey on the KU Campus, Warangal in the year 2022. The Survey Report has been given to the KU, but the Physical Boundaries were not fixed.

Due to encroachments in survey No.413,414 and 32 in KU lands, a letter was addressed to the AD, Survey and Land Records, Hanamkonda to fix up the Physical Boundaries in survey No.413, 414 & 32 of Palivelpula (V) vide this office letter No.353/DO/KU/2023, Dt:21-09-2023 duly paying the challan for conducting survey and to fix up the Physical Boundaries on the said land, the copy of letter is also submitted to the RDO, Hanamkonda for information. But the Physical Boundaries were no[illegible] far.

Therefore, it is once again requested to instruct the concerned officers to fix up the Physical Boundaries in survey No.413, 414 and 32 of Palivelpula (V) urgently and also fix up the Physical Boundaries on entire Campus at an early date, so that the University can construct the compound wall for safeguarding the KU lands.

Thanking you madam,

Yours sincerely,

REGISTRAR

9/2/24

REGISTRAR
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (T.S)

కలెక్టరు గారి కార్యాలయం
13 FEB 2024
హనుమకొండ

Encl: List of Complaints & challans (2 no).
(6 no).
Total Encl : 9 nos

మీడియా సాక్షిగా అనేక ఆధారాలు నిరూపిస్తాం ఉద్యోగం నుండి తొలగిస్తారా

బీసీలను పతనం చేసి ఓఎస్డీ పదవి లాక్కున్నాడు

సీనియర్ పాత్రికేయులారా బొమ్మల వార్తలు రాయడం బంద్ చేయండి

మోసగాళ్లకు వత్తాసు పలకడం నిజాయితీ అనుకుంటే ఎలా

అధికార దుర్వినియోగానికి పాల్పడడంలో మల్లారెడ్డిని మించిన మొనగాడు లేడు

పదవి కాంక్ష పతనం చేయడానికేనా.!?

సీఎం కేయూకు ఆసరాగా నిలుస్తుంటే అధికారులు మోసం చేస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికార దుర్వినియోగం అనేది రాజ ద్రోహం దేశద్రోహంతో సమానమని డాక్టర్ బరిగెల శివ వివరించారు. ఉన్నత విద్యలోని విలువలు అందిపుచ్చుకొని ఎదిగినటువంటి సంపన్నులు రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు. ఎ విద్యాశాఖలోనైనా ఒకరిని తొక్కితేనే మరొకరు పైకి వచ్చే ఆస్కారాలు కండ్లకద్దినట్టుగా కనిపిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర తెలంగాణకు ప్రామాణికంగా ప్రత్యేకంగా విస్తరించిన కాకతీయ విశ్వవిద్యాలయం మారుమూల ప్రాంతాల పేద విద్యార్థులకు జీవన ఉపాధిని చేరుకునే ఉద్యోగ లక్ష్యసాధనలో 48 సంవత్సరాల పాటు విరామం లేని విద్యనందిస్తుం దన్నారు. యూజిసి పరిధిలోని విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వ పరిధిలోని చట్టాలను అనుకరిస్తూ స్వతహాగా ఒంటరిగా నిర్ణయాలను తీసుకునే హక్కులు విశ్వ విద్యాలయాలకు కలవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో రెడ్డి సామాజిక వర్గానికి చైర్మన్ ఎస్సీ సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ బీసీ సామాజిక వర్గానికి సెక్రటరీ అవకాశం కల్పించిన ప్రభుత్వాన్ని అభినందించారు. ఉన్నత విద్యలో విశాలమైన విశ్వవిద్యాలయంగా దీర్ఘకాలిక విలువలు కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎస్సీ సామాజిక వర్గానికి వీసీగా, రెడ్డి సామాజిక వర్గానికి రిజిస్ట్రార్ గా బీసీ సామాజిక వర్గానికి

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




# కదిలిస్తే కన్నీటి కథలే..

కదిలిస్తే కన్నీటి కథలే..

అన్నింటా సర్కారు వైఫల్యమే!

కానరాని పోలీసులు, అధికారులు


మార్చురీల వద్ద బంధువుల పడిగాపులు

కుంభమేళా మిగిల్చిన చేదు అనుభవాలు

అక్కడ మరోసారి అగ్ని ప్రమాదంలో టెంట్లు దగ్ధం

తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

4



## ఏందిరా భై

# ఈ దుర్మార్గం

"ఛత్రపతి శివాజీ మహారాజ్,షాహు మహారాజ్,జ్యోతి రావ్ ఫూలే, అంబేద్కర్,కొమురంభీం,చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల చరిత్ర ను దూరం చేస్తూ, ఎస్సి, ఎస్టీ, ఓబీసీ, లను కలువనియకుండా మనలో మనం కులాల పేరట కొట్టు కునేలా చేస్తున్నాదే బ్రాహ్మనిజం" ఫలానా అమావాస్య..మౌని అమావాస్య అని చెప్పింది ఎవరు? బ్రాహ్మణుడు!.. అర్ధరాత్రి ఒంటిగంట నుండి మూడింటి వరకే బ్రహ్మ ముహూర్తం అని తేల్చిందెవరు? బ్రాహ్మణుడు! బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేస్తేనే పుణ్యమొస్తుందని పరుగులు పెట్టించింది ఎవరు? బ్రాహ్మణుడు! మన క్రతువులన్నింటిలో.. దక్షిణ,సంభావన దండుకునేది ఎవరు? బ్రాహ్మణుడు!! కొద్దిమంది స్వార్థం కోసం...కోట్లాదిమంది అమాయక బహుజనులు,సామాన్య ప్రజలు బలి పశువులు కావాల్సిందేనా? "పరోపకారమే నిజమైన పుణ్యకార్యం" అనే సత్యాన్ని మరుగు పరిచే ఈ అరాచకం ఇంకెన్నాళ్ళు ?? బ్రాహ్మణులు సృష్టించిన పురాణాల మాయాజాలం నుండి బయటపడనంతవరకు దేశానికి విముక్తి లేదని" ఫూలే మహనీయుడు150 యేళ్ల క్రితమే తెల్చి చెప్పాడు! ఫూలే మార్గమే నేటికీ దేశానికి అనుసరణీయం!! ఇంకెన్నాళ్లు ఈ పుక్కిటి పురాణాలు నమ్ముతారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# తెలంగాణ కులాల వారీగా సర్వే వివరాలు

కులగణన నివేదికలు నిజాలు

సామాజిక ఆర్థిక రాజకీయ కుల గణన ప్రకారం

5

# ఎస్సీ వర్గీకరణకు నాంది పలుకపోతున్నాం

మాదిగ ఉద్యమ స్ఫూర్తికి పుల్లా కుటుంబ సమూహం సహకారం అందిస్తుంది

500 డప్పులు పంచిన పుల్లా ఫ్యామిలీస్

అంతిమ పోరులో అందరం భాగస్వామ్యం కావాలి

గేరువెత్తి జై కొట్టాలి వర్గీకరణ సాధించాలి

మాదిగ జాతి అభ్యున్నతికే పుల్లా ఫ్యామిలీస్ కృషి గొప్పది

ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## హిందూరాష్ట్ర రాజ్యాంగ ఆవిష్కరణ

వసంత పంచమి రోజున కుంభమేళాలో

డాక్టర్, బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

ఓ పక్క అమెరికా చైనాలు అత్యాధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో పోటీ పడుతున్నాయి.మరో పక్క మరికొన్ని అంతర్జాతీయ గుత్త పెట్టుబడి కంపెనీలు చంద్రునిపై నివాసాలు ఏర్పాటు చేయొచ్చా లేదా అని ప్రయోగాలు చేస్తున్నాయి. ఇంకోపక్క గురు గ్రహంపై కాలు పెట్టడానికి మానవ మేధ తహతహలాడుతోంది.ఇవన్నీ చాలవన్నట్టు మానవ మేధ నుండి పుట్టుకొచ్చిన కృత్రిమ మేధ, యాంత్రిక అభ్యాసం (మెషిన్ లెర్నింగ్), విడివిడిగానూ, ఉమ్మడిగానూ మనిషికి ఉండే సహజమైన ఆలోచన, రూపకల్పన, పరిష్కార సామర్థ్యానికి సవాలు విసురుతున్నాయి. ప్రపంచం ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో అంగలు పంగలతో పరుగులు తీస్తుంటే విశ్వగురువు కావాలన్న తాపత్రయంతో ఉన్న భారతదేశం ఎటువైపు చూస్తోంది ? ఈ ప్రశ్నకు సమాధానం కోసం దేశం ఫిబ్రవరి 2న కుంభమేళా లో జరగబోయే బృహత్ కార్యక్రమం వైపు చూస్తోంది. హిందూ కేలండర్ ప్రకారం ఫిబ్రవరి 2 లేదా 3వసంత పంచమి.ఎవరో ఒక వేద పండితుడు వసంత పంచమి ప్రాశస్త్యాన్ని ఏదో ఒక అల్లిన కథలో వివరించే ఉంటారు. అటువంటి ప్రశస్తమైన రోజున భారత దేశాన్ని హిందూ రాష్ట్ర గా మార్చటానికి అవసరం అయిన నూతన రాజ్యాంగాన్ని ఆవిష్కరించబోతున్నారు. నిజం.కళ్ళు నులుముకుని మరీ చూడండి. వివిధ రంగాలకు చెందిన 25 మంది మేధావులు చాణక్యుడి అర్థశాస్త్రం మొదలు రామాయణం చెప్పిన నీతి శాస్త్రం, గీత రహస్యాల వరకు ఔపోసన పట్టి రాజ్యాంగ బద్ధమైన లౌకిక ప్రజాతంత్ర గణతంత్ర భారతాన్ని హిందూరాష్ట్రంగా మార్చేందుకు కావల్సిన 501 పేజీల ఉద్గ్రంధాన్ని తయారు చేసారు. ఈ గ్రంథాన్ని విడుదల చేయడానికి కుంభమేళా ను వేదికగా ప్రదర్శన లోనే దేశానికి చెప్పాలనుకున్న సందేశం ఇమిడి ఉంది. అఖండ హిందూ రాష్ట్ర రాజ్యాంగానికి తుది రూపం ఇచ్చాము. వసంత పంచమి రోజున మహా కుంభమేళా లో విడుదల చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నాము అని హిందూ రాష్ట్ర సంవిధాన నిర్మల కమిటీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ కమిటీలో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, వారణాశి లోని సంపూర్ణానంద విశ్వవిద్యాలయం, ఢిల్లీలోని కేంద్ర సంస్కృత విశ్వ విద్యాలయాలకు చెందిన సనాతన ధర్మ పండితులు విద్వాంసులుగా ఉన్నారు. ఈ కమిటీకి స్వామి ఆనంద్ స్వరూప్ మహారాజ్ పాత్రన్ గా ఉన్నారు. భారత దేశాన్ని 2035 నాటికి హిందూ దేశంగా మార్చడమే తమ లక్ష్యమని ఆనంద్ స్వరూప్ మహారాజ్ కుంభమేళా వద్ద సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. "ఈ రాజ్యాంగానికి మానవ విలువలే కేంద్రంగా ఉంటాయి. ఉత్తరాది రాష్ట్రాల నుండి 14 మంది పండితులు, దక్షిణాది నుండి 11 మంది పండితులు కలిసి ఈ విలువలను క్రోడీకరించారు. మా రాజ్యాంగం ఇతర మతాలకు వ్యతిరేకం కాదు. కాకపోతే జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఇప్పుడు అమల్లో ఉన్నాదానికంటే కఠినమైన దండనాలు." అని ఆనంద్ స్వరూప్. ఈయన వారణాశి కి చెందిన శాంభవి పీఠాధిపతి గా ఉన్నారు. "ఏడు దశాబ్దాల్లో భారత రాజ్యాంగానికి 3000కు పైగా సవరణలు జరిగాయి. కానీ వేల సంవత్సరాల నుండి ఒక్క మార్పు లేకుండా మన పవిత్ర గ్రంథాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో 127 క్రైస్తవ దేశాలు, 57 ముస్లిం దేశాలు, 15 బౌద్ధ దేశాలు ఉన్నాయి. కానీ ప్రపంచ వ్యాప్తంగా 175 కోట్ల జనాభా కలిగిన హిందువులకు హిందూదేశం మాత్రం కరువైంది." అన్నారు. ఈ కమిటీ అధ్యక్షుడు కామేశ్వర్ ఉపాధ్యాయ మాట్లాడుతూ హిందూ రాష్ట్ర లో ప్రతి పౌరుడికి సైనిక విద్య అనివార్యం అన్నారు. "దొంగతనానికి కఠినమైన శిక్షలు ఉంటాయి. పన్నుల విధానం మారుతుంది. వ్యవసాయం పై పన్నులు ఉండవు."అన్నారు కామేశ్వర్ ఉపాధ్యాయ. హిందూ రాష్ట్ర రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ లో ఒకే సభ ఉంటుంది. దాన్నే హిందూ ధర్మ పార్లమెంట్ అని పిలుస్తారు. పార్లమెంట్ సభ్యులను ధార్మిక సంసద్ లు అని పిలుస్తారు. 16 ఏళ్లకే ఓటు హక్కు ఇస్తారు. సనాతన ధర్మాన్ని పాటించే వాళ్ళు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయటానికి అర్హులు. ఎన్నికైన ప్రతినిధుల్లో నాలుగింట మూడు వంతుల మంది రాష్ట్రాధ్యక్షుడిని ఎన్నుకుంటారని స్వరూప్ తెలిపారు. వారణాశి కి చెందిన ఓ సాధువు ది టెలిగ్రాఫ్ పత్రిక తో మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు చూస్తే ఇది అర్థం లేని వ్యవహారంగానే కనిపించవచ్చు. కానీ ఇలాంటి విషయాలు ఇలానే మొదలవుతాయి. జనాన్ని ఈ విషయం వైపు చర్చ జరిగేలా మళ్లించడం ఇందులో ఓ భాగం. కాలక్రమంలో ఆ చర్చలన్నీ ఓ కొలిక్కి వచ్చి ఆచరణ రూపం దాలూస్తాయి అన్నారు.




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఆచార్య మల్లారెడ్డి ఆరితేరిన మోసాలు

మొదటి పేజీ తరువాయి

ఓఎస్డిగా అవకాశాలు కల్పించబడ్డాయన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయానికి వచ్చేసరికి పరిణామాలు తారుమారై అధికార దుర్వినియోగం జరుగుతుందని తీవ్రంగా మండిపడ్డారు.అధికారం అనేది వ్యవస్థ బాగు కొరకు అలసట లేని నిరంతరంగా పనిచేయగల సమర్థవంతమైన పదవన్నారు.కేయూలో రెడ్డి సామాజిక వర్గానికి వీసీ రెండు రోజుల క్రితం వరకు అదే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మల్లారెడ్డినీ రిజిస్ట్రార్ గా కొనసాగించగా రిజిస్ట్రార్ హెూదాలోవున్న మల్లారెడ్డి ఊహించని స్థాయికి మించి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు విపరీతమైన ఆధారాలు కలవన్నారు. అదే తరహాలో రెండు రోజుల క్రితం రిజిస్ట్రార్ గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆచార్య రామచంద్రంను నియమించి సామాజిక న్యాయాన్ని పాటిస్తున్న నిమిష పాటులోనే 48 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎక్కడా లేని కొరివి పదవి ఒకటి పుట్టించి అదే సామాజిక వర్గానికి చెందిన మల్లారెడ్డికి ఓఎస్డి పదవి కట్టబెట్టడంలో విశ్వవిద్యాలయ సామాజిక న్యాయం అణచివేయబడిందని కేవలం విశ్వవిద్యాలయాన్ని నాశనం చేస్తూ రెడ్డి సామాజిక వర్గం ఆధిపత్యం చెలాయించడానికి అవకాశవాద రాజకీయాలు ఉన్నత విద్యలో కొనసాగిస్తున్నట్లుగా మల్లారెడ్డి నియామకం కలదన్నారు. ఒకవైపు 55శాతం కలిగిన బీసీ సామాజిక వర్గాన్ని పూర్తిగా పిడచెవిన పెట్టి మల్లారెడ్డికి ఓఎస్డి పదవిని ఎందుకు కట్టబెట్టారు అనేది విశ్వవిద్యాలయంలో పెద్ద దుమారం రేపిందన్నారు. అవకాశవాద రాజకీయాలకు అద్దం పట్టినట్టుగా ఓఎస్డి పదవిని మల్లారెడ్డికి అప్పగించడంలో న్యాయాన్ని నెరవేర్చామని అందరూ భావిస్తున్న తరుణంలో ఒకే ఒక్క మల్లారెడ్డి విశ్వవిద్యాలయాన్ని అత్యధికంగా దుర్వినియోగ పాలు చేసి అనేక అధికార పదవుల్లో కొనసాగి విశ్వవిద్యాలయ చట్టాలను తూట్లుపోడుస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు చరిత్రకు మించిన ఆధారాలు కలవన్నారు.నిజాయితీగా వివరించాలంటే ఆచార్య మల్లారెడ్డి నిజాయితీపరుడైతే వ్యక్తిగతంగా ఇప్పటివరకు నిర్వహించిన అధికార పదవులలో తన నిజాయితీని తనే బహిరంగంగా వ్యక్తపరుచుకోలన్నారు.లేదంటే తను రాయించుకుంటున్న మీడియా వార్తల సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధపడి విశ్వవిద్యాలయంలో సమాజంలో ప్రభుత్వంలో తన నిజాయితీని బహిరంగంగా వెల్లడించాలన్నారు. మల్లారెడ్డి అవినీతి అక్రమాలపై ఆధారాలను మీడియా సాక్షిగా వెల్లడించి నిరూపిస్తే ఉద్యోగంలోకెల్లి తొలగిస్తారా అంటూ సూటిగా ప్రశ్నించారు. కేయూలో అత్యంత ఉన్నత పదవిలో కొనసాగుతున్న వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి,ఆచార్య నరసింహారెడ్డి,ఆచార్య వెంకటరామిరెడ్డి,ఆచార్య వాసుదేవ రెడ్డి,ఆచార్య మల్లికార్జున్ రెడ్డి,ఆచార్య రమణారెడ్డి,అసిస్టెంట్ అధ్యాపకుడు వేణుగోపాల్ రెడ్డి, సహచర్యుడు హరికృష్ణ రెడ్డి, సహచర్యురాలులు బి.రామారెడ్డి సిహెచ్.రాధిక రెడ్డి ఇంతమంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆచార్య సహచార్య అధ్యాపకులు కేయూలో ఉంటుండగా కేవలం ఒకే ఒక్క ఆచార్య మల్లారెడ్డి మాత్రం వీసీలు మారుతున్న రిజిస్ట్రార్ లు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న తన పదవులకు మాత్రం డోకా లేని విధంగా అత్యధిక పదవుల్లో కొనసాగుతూ విశ్వవిద్యాలయాన్ని విశ్వవిద్యాలయ ఆదాయాన్ని విశ్వవిద్యాలయ భూములను, విశ్వవిద్యాలయ పరిశోధన, విశ్వవిద్యాలయ విద్యా బోధనలను సమూలంగా నాశనం చేస్తుంటే ప్రభుత్వాలకు పట్టింపు లేకుండా అధికారులకు చలనం లేకుండా ప్రవర్తిస్తుండడం విశ్వవిద్యాలయ నాశనాన్ని కోరుకోవడం కాదంటూ సూటిగా అడిగారు.ప్రతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అధికారి విశ్వవిద్యాలయానికి ఏదో రకమైన మేలు చేస్తూ నిరంతర ప్రక్రియగా విశ్వవిద్యాలయ పరువు కోసం



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
Vidyaranyapuri, WARANGAL – 506 009
Telangana, INDIA

No.362A2/KU/2021 Date: 31.07.2021

To
The Collector & District Magistrate
Warangal Urban

Sub: Kakatiya University, Warangal – Acquisition of Lands (Ac 673.12 Gts) in three villages, viz., Kumarpally, Lashkar Singaram & Palivelpula villages by the A.P.State Government for establishment of erstwhile PG Centre (OU) at Warangal (now KU) during 1967-68 – Request for fixing the boundaries to the entire KU campus for construction of compound wall – Regarding.

Ref: This Office Letter No.750/DO/Kakatiya University/2020, Dt. 23/11/2020.

-o0o-

Sir,

Apropos your conversation with our Hon'ble Vice-Chancellor regarding the subject matter, I am to inform you that the erstwhile Andhra Pradesh State Government had acquired lands, including government bancherai lands, to a total extent of Ac 673.12 guntas in three villages, viz., Kumarpally, Lashkar Singaram and Palivelpula, for establishment of Osmania University Post-Graduate Centre at Warangal during the years 1967-68, and the same was upgraded as Kakatiya University, Warangal in August 1976. These lands were acquired by appointing a Land Acquisition Officer under the control and authority of the then District Collector, Warangal, under the provisions of Land Acquisition Act, 1894. Please find enclosed the lists of village-wise survey numbers and the extent of land acquired by the State Government as per the Declaration Proceedings issued u/s 6 of Act.

In this connection, I am desired by the Vice-Chancellor to request you to entrust the work of surveying and fixing of boundaries of the said lands to the Department of Survey and Land Records under your control to enable the University Administration to execute the work of constructing compound wall around the entire university campus as early as possible to protect the University lands from the land grabbers.

An early action in this matter will be highly appreciated.

Thanking you,

Yours faithfully,
REGISTRAR
REGISTRAR
Kakatiya University
Warangal-506 009 T.S.

Encl.: As stated above.

Copy to: -
1. The Assistant Director, Survey and Land Records, Warangal.
2. The Development Officer, KU.
3. The University Engineer, Buildings Division, KU.
4. The Secretary to the Vice-Chancellor, K.U.
5. The SF.


OFFICE OF THE COLLECTOR
District Survey and Land Records
WARANGAL URBAN

4/8/2021

ప్రయత్నాలు చేస్తుంటే మల్లారెడ్డి మాత్రం పూర్తి భిన్నంగా వ్యక్తిగత అభివృద్ధి కోసం విద్యార్థులపై కేసులు నిర్వహించడం కోసం పీహెచ్డీల అక్రమాల కోసం అక్రమాలకు పాల్పడిన అధికారులను కాపాడడం కోసం వ్యవస్థ నాశనం కోసం,భూ కబ్జాదారులకు క్షేత్రస్థాయిలో సహకరించడం కోసం,అధికార దుర్వినియోగం కోసం ఇతర ఆచార్యుల పదవులు లాక్కొని బలవంతంగా అధికారంలో కొనసాగడం కోసం ఇటు విశ్వవిద్యాలయాన్ని అటు ప్రభుత్వాన్ని పూర్తిగా మోసం చేస్తూ అధికారమనే పదవి కోసం ఒక రకంగా చెప్పాలంటే ఎంతకైనా దిగజారి పోతాడని దానికి ప్రత్యక్ష నిదర్శనమే బీసీలను వికలాంగులను ఎస్టీలను మైనార్టీలను దూరం చేసి కేవలం తన కోసమే ఓఎస్డి పదవిని పుట్టించుకున్నట్టుగా పనికిరాని పాలకమండలి సభ్యులను మభ్యపెట్టుకొని సంతకాలు చేయించుకొని ఈసీలో ఓఎస్డీ అనే పదవిని ఆమోదం తెలుపుకొని ఓఎస్డీ పదవి ఎందుకు కొత్తగా పుట్టించుకున్నారో ఎవరికీ అర్థం కాలేకపోతుందన్నారు.ఒకరకంగా చెప్పాలంటే పదవి కోసం ఎంతటి దిగజారుడు రాజకీయాలైన చేయడానికి సిద్ధపడడమే కాకుండా అడ్డొచ్చిన వాళ్లను ఏ స్థాయిలో నాశనం చేయడానికైనా సిద్ధపడుతుండడం అక్రమార్కులైన విశేష పరిజ్ఞానవంతుల లక్షణమన్నారు.

### గింత దిగజారుడు తనమేంది..

మీది తెలంగాణే మాది తెలంగాణే మీరు కేయూలో ఆచార్యులే మేము కేయూల ఆచార్యులమే "మీ"అక్రమాలకు,అవినీతి పనులకు మేము సహకరిస్తాం "మా"అక్రమాలకు,అవినీతి పనులకు మీరు సహకరించండనే రహస్య ఒప్పంద కోణంలో భాగంగానే నిజాయితీగా పనిచేయగల సమర్థవంతమైన ఆచార్యులను పాతాళానికి తొక్కేసే అక్రమ క్రమంలో అక్రమార్కులంతా అవినీతిపరులంతా ఒక్కటై కేయూలో అధికార పదవులను దోచుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ విశ్వవిద్యాలయంలో లేని అధికార పదవుల దాహార్థం కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతుందంటే అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో కొనసాగించబడుతున్నాయో ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారు.ఒకవైపు ఆచార్య ప్రతాప్ రెడ్డి ఎస్సీ సామాజిక వర్గానికి రిజిస్ట్రార్ పదవి ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకుంటూ మరోవైపు రెప్పపాటు సమయంలో మల్లారెడ్డికి ఓఎస్డీ పదవి కట్టబెట్టడంలో విశ్వవిద్యాలయ నాశనం దాగుందా అని మేధావులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.పరిపాలన భవనాన్ని అంటిపెట్టుకొని పనిచేయకుంటే జీవితమే ముగిసిపోతుందనే భ్రమలో అధికారులు బ్రతికితే విశ్వవిద్యాలయ విలువలు ఏం కావాలన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా నిలబడుతూ ఒకవైపు టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఉద్యోగాలను ఇస్తూవుంటే మరోవైపు విశ్వవిద్యాలయాలకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి పడిపోయిన విశ్వవిద్యాలయాలను నిలబెట్టాలని తీవ్ర



OFFICE OF THE REGISTRAR
KAKATIYA UNIVERSITY
WARANGAL – 506 009

No. 719 /KU/2024 Date: 30-05-2024

To
The District Collector & Magistrate
Hanamkonda District

Sub: KU Buildings Division – Illegal encroachments in KU lands– Request to fix the Physical Boundaries of KU Lands - Reg.

***

Respected Madam,

I would like to bring to your kind notice that, there is no compound wall in certain places particularly in Palivelpula (V). In this connection, the KU has decided to construct the Compound Wall to the entire KU Campus and the tenders were also called for constructing Compound Wall with a estimated cost of Rs.10.00 crores through TSEWIDC department.


Further, it is also informed that, due to encroachment attempts in the survey No.413,414 and 32 of Palivelpula (V) the University has requested to fix up the boundaries in survey No.413, 414 and 32 in KU lands, a letter was addressed to the AD, Survey and Land Records, Hanamkonda) vide this office letter No.243/DO/KU/2023, Dt: 27-06-2023, Lr.No. 353/DO/KU/2023, Dt:21-09-2023 and Lr.No.543/KU/2024, Dt: 09-02-2024 duly paying the challan for conducting survey and to fix up the Physical Boundaries on the said land, the copy of letter is also submitted to the RDO, Hanamkonda for information. But the Physical Boundaries were not fixed so far.

Therefore, it is once again requested to instruct the concerned officers to fix up the Physical Boundaries in survey No.413, 414 and 32 of Palivelpula (V) urgently and also fix up the Physical Boundaries on entire Campus at an early date, so that the University will take up the compound wall on emergency basis. The required amount of conducting survey will be arranged by KU.

Thanking you madam,

Yours sincerely,
REGISTRAR

ప్రయత్నాలు చేస్తూ అత్యంత పరిజ్ఞానవంతులైన ఆచార్యులను ఉన్నత విద్యా మండలి సంస్థలో అధికారులుగా నియమించి విశ్వవిద్యాలయాలను పురోగతివైపు నడిపిస్తున్న తరుణంలోనే తెలంగాణ రాష్ట్రంలో రెండవ ప్రధాన విశ్వవిద్యాలయంగా పేరుగాంచిన కాకతీయ విశ్వవిద్యాలయం రాజకీయ రొంపులో అధికార సంతలో మునిగితేలుతూ ప్రభుత్వాన్ని ఉన్నత విద్యా మండలి అధికారులను పెత్తనం చేయడమే కాకుండా ఇష్ట రాజ్య పరిపాలనకు తెరలేపుతూ ఒకరకంగా చెప్పాలంటే విశ్వవిద్యాలయ ఇజ్జత్ ని పోగోడుతున్నారన్నారు. ఆచార్య మల్లారెడ్డి కన్నా అత్యంత మేధావులు పని సామర్థ్యం కలిగిన నిజాయితీపరులు వికలాంగులలో బీసీలలో రెడ్డిలలో ఉన్నత వర్గానికి చెందిన వర్గానికి చెందిన ఓసీలలో కూడా ఉన్నప్పటికీ మల్లారెడ్డి పదవి కోసం విశ్వవిద్యాలయ చట్టాలు తార్మారు అవుతుండడం విచిత్రంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొట్టు చాకిరిని గోడకు వేసిన సున్నంలా చేసే ప్రయత్నాలు కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతుండడం అధికారుల అసమర్థతకు నిదర్శనంగా మారిపోయిందన్నారు.ఒకవేళ మల్లారెడ్డికి పదవే కావాలంటే కాకతీయ విశ్వవిద్యాలయంలో అనేకమైన పదవులు కలవన్నారు వాటన్నిటిని పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతమైన ఆలోచనలకు తూట్లు పొడిచే విధంగా మల్లారెడ్డినే నిరంతరం పదవుల్లో కొనసాగిస్తూ ఆచార్య మల్లారెడ్డికి రెడ్డి అనే టాగును తొడిగించి విశ్వవిద్యాలయాన్ని ఆగం చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని పాటించే క్రమంలో ఓఎస్డీ పదవిలో మార్పు జరుగుతుందా అధికార దుర్వినియోగంతో కాకతీయ విశ్వవిద్యాలయం ఆగమవుతుందా వేచిచూడాలి.



GOVERNMENT OF TELANGANA
Survey and Land Records Department

From,
O/o The Assistant Director,
S&LR's Hanumakonda District.

To,
The Registrar,
Kakatiya University,
WARANGAL – 506009,
Telangana State.

Rc. No. A5/669/2021, dated: 29-01-2022

Sir,

Sub: Kakatiya University, Warangal – Acquisition of lands (Ac. 673.12 gts.,) in three villages, viz., Kumarpally, Lashkar Singaram & Palivelpula village by the A.P. State Government for establishment of erstwhile PG Centre (OU) at Warangal (now KU) during 1967-68 – Request for fixing the boundaries to the entire KU Campus for construction of compound wall-undertaken – compliance report – submitted Regarding.....

Ref: 1. Instructions of the District Collector, vide Rc. No. G1/12/2022, dated: 12-01-2022.
2. Your Office Letter No. 750/DO/Kakatiya University/2020, dated: 23-11-2020 & 31-07-2021, wherein addressed to the District Collector, Hanamkonda.

&&&

I, invite your kind attention to the reference cited, in compliance with the instructions under reference above, the Dy. I.O.S. and Land Records had got allotted the file to conduct demarcation for the 'Kakatiya University' lands and to ascertain the illegal encroachment as unauthorized emerges therein. After completion of demarcation work the Dy. I.O.S. and Land Records had submitted report and sketches within the purview of his Jurisdiction. Hence such report and sketches have been enclosed herewith for kind perusal and for guidelines in further course of necessary action.

Enclosures: As above,

Your's Faithfully,
Assistant District
Survey and Land Records,
Hanumakonda District.

Copy to the District Collector,
Hanumakonda for favour of information.

For VC's perusal
29.1.22

# ఎస్సీ వర్గీకరణకు నాంది పలుకపోతున్నాం

**మాదిగ ఉద్యమ స్ఫూర్తికి పుల్లా కుటుంబ సమూహం సహకారం అందిస్తుంది**

**500 డప్పులు పంచిన పుల్లా ఫ్యామిలీస్**

**అంతిమ పోరులో అందరం భాగస్వామ్యం కావాలి**

**గేరువెత్తి జై కొట్టాలి వర్గీకరణ సాధించాలి**

**మాదిగ జాతి అభ్యున్నతికీ పుల్లా ప్యామిలీస్ కృషి గొప్పది**

**ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్**

భీమవరం (జై భీమ్ న్యూస్)

మాదిగ జాతి అభ్యున్నతికి పుల్లా ప్యామిలిస్ కృషి గొప్పదని ప్రముఖ సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కొనియాడారు.శనివారం వర్సిటీ వద్ద గల భీమారం ఎస్సీకాలనీలో మాదిగ కుటుంబాలకు డప్పుల పంపిణీ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్,రిటైర్డు ఆడిషనల్ ఎస్పీ పుల్లా సంజీవరావులు హాజరై మాట్లాడారు.పుల్లా ఫ్యామిలిస్ ఆద్వర్యంలో చేస్తున్న డప్పుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో మాదిగ జాతిలో నూతన స్ఫూర్తిని నింపుతోందన్నారు. మాదిగలంతా అదే స్ఫూర్తితో వారి గ్రామాల్లో, ప్రాంతాల్లో ఉచిత డప్పుల పంపిణీ చేపట్టాలని పిలుపు



నిచ్చారు. ఫిబ్రవరి 7న పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ లో న నిర్వహించే లక్ష డప్పులు..వెల గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.ఉద్యమ స్ఫూర్తితో మాదిగలంతా హైదరాబాద్ లో జరిగే సభకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డప్పుల కళాకారులు భీమారంలో డప్పులతో ర్యాలీ, ప్రదర్శనలు చేపట్టారు.మిట్టపల్లి సురేం దర్ పాటలు పాడి హెూరెత్తించారు.ఈ కార్యక్రమంలో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్,రిటైర్డు అడిషనల్ ఎస్పీ పుల్లా సంజీవరావు,డాక్టర్ పుల్లా శ్రీనివాస్,డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్,సంగాల సుధారాణి,పుల్లా కొమురయ్య,పుల్లా శోభన్ బాబు, మున్నూరుకాపు సంఘం నేత తిరుపతి పటేల్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టా భిక్షపతి,భీమారం డప్పు కళాకారుల సంఘం ప్రెసిడెంట్ సంగాల నాగరాజు,మొగిలి, శ్రీధర్, శ్రీనివాస్,రమేశ్, సుధాకర్, సన్నీ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రామచంద్రం రిజిస్ట్రార్ నియామకం అద్భుతం

**సమర్థుడైన దళిత ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు సరైన గుర్తింపు**
**ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్**
**కేయూ కొత్త రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అభినందనలు**

**హన్మకొండ(జై భీమ్ న్యూస్)**



రాష్ట్రంలో రెండో అతిపెద్ద కాకతీయ యూనివర్సిటీకి సమర్థుడైన దళిత ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు వర్సిటీ రిజిస్ట్రార్గా అవకాశం కల్పించి, సరైన గుర్తింపు కల్పించారని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్,ఆల్ ఇండియా వర్సిటీ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ అన్నారు.శనివారం కేయూ పరిపాలన భవనం కేయూ కొత్త రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంను కలిసి పుష్పగుచ్చం,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్,డాక్టర్ పుల్లా శ్రీనివాస్లు మాట్లాడుతూ.వర్సిటీ చరిత్రలో మొదటి సారిగా దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన వల్లూరి రామచంద్రంకు వర్సిటీలో అత్యున్నత పదవీయైన రిజిస్ట్రార్గా అవకాశం కల్పించడం పట్ల వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో వర్సిటీలో ఎస్సీ, ఎస్టీ ప్రొఫెసర్లకు మరిన్ని ఉన్నత పదవులు కేటాయించాలని అన్నారు.అధికార పదవుల్లో సామాజిక న్యాయాన్ని కొరవడకుండా పదవులను కేటాయించడంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా చొరవ చూపాలని కోరినారు. చరిత్ర కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయం అన్ని వర్గాల మేధావులకు నిలయంలాంతిదన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడాలని రిజిస్ట్రార్ రామచంద్రంకు తెలిపారు. బహుజన వర్గాల పేద బిడ్డలు విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నందున అత్యధికంగా పెరిగిన అన్ని కోర్సుల ఫీజులను,పరిశోధనల ఫీజులను నియంత్రించి విద్యార్థులకు మేలు చేయాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలిపారు. అన్ని వర్గాల ఉద్యోగులకు, ఉద్యోగుల సమస్యల పట్ల పరిష్కార మార్గాలన్ని వెతకడంలో రాజీపడొద్దని తెలిపినారు. విద్యాభివృద్ధికి పరిశోధనాభివృద్ధికి పెద్దపీట వేయాలని అభినందన కార్యక్రమంలో కోరినట్లు చెప్పారు. ఎస్సీ ఆచార్యునికి రిజిస్ట్రార్ పదవిని అప్పగించిన వీసీ ఆచార్య ప్రతాపరెడ్డిని మరొక్కసారి అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బొల్నేపాక ప్రభాకర్ డాక్టర్ సంగాల ఎప్రాహ్రమాజ్,మంద శ్యాం,పుల్లా కుమార్,పుల్లా కొమురయ్య, పుట్టా భిక్షపతి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# బడ్జెట్ పత్రులను దగ్ధం చేసిన సిపిఎం

**వలిగొండ, ఫిబ్రవరి 2 జై భీమ్ ప్రతినిధి**

వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో అంబానీ ఆధాని.తయారుచేసిన ఈ బడ్జెట్ కార్పోరేటర్లకు అనుకూలంగా. కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని సిర్పంగి స్వామీ విమర్శించారు. కేంద్ర బడ్జెట్.ను వ్యతిరేకిస్తూ వలిగొండలో బడ్జెట్ పత్రులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి మెరుగు వెంకటేశం గర్దాసు.నరసింహ బూడిదే మణమ్మ వేముల లక్ష్మయ్య యాదగిరి మాడుగుల వెంకటేశం పోలేపల్లి స్వామి బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మన డేటా ప్రభుత్వం చేతుల్లో క్షేమమేనా?




**డాక్టర్, బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

**జై భీమ్ డెస్క్(హైదరాబాద్)**

బ్రిటిష్ గణిత శాస్త్రజ్ఞుడు క్లైవ్ హమ్బీ 2006లో "డేటా కొత్త చమురు" (డేటా ఇస్ ది న్యూ ఆయిల్ ) అనే ప్రసిద్ధ వ్యాఖ్య చేశారు. ఆ మాట ఇప్పటికీ నిజమే. ఈ డిజిటల్ యుగంలో డేటాకు గల శక్తి, ఆర్థిక విలువ ఏమిటో క్రమంగా అందరికీ అర్థమవుతున్నది. సామాజిక సంక్షేమం, ఆరోగ్యం, బ్యాంకింగ్, వాణిజ్యం, వినోదం తదితర రంగాలలో డేటా కీలక పాత్ర పోషిస్తున్నది. అయితే సేవల పేరుతో ప్రభుత్వాలు, కంపెనీలు ప్రజల అనుమతి లేకుండానే వారి సమాచారాన్ని సేకరిస్తున్నాయి. పాశ్చాత్య దేశాల్లోలా భారత్లో డేటా దుర్వినియోగాన్ని నివారించే బలమైన చట్టాలు లేవు. ఈ లోటును పూడ్చేందుకు, పౌర సమాజం డిమాండ్కు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం 2023లో డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టాన్ని (డీపీడీపీ చట్టం) తీసుకొచ్చింది. ఈ చట్టం 2023 ఆగస్టు 11న పార్లమెంటు ఆమోదం పొందింది.

2025 జనవరి 3న సాంకేతిక %-% సమాచార మంత్రిత్వ శాఖ 'ది డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) రూల్స్ %-% 2025' పేరుతో నియమావళిని విడుదల చేసింది. ఈ నియమాలపై ప్రజలు తమ అభిప్రాయాలను ఫిబ్రవరి 18 లోపల తెలియజేయవచ్చు. అయితే ఈ డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ నియమాలను చదివినప్పుడు అవి కావాలనే ఉద్దేశపూర్వకంగా అస్పష్టంగా ఉన్నాయి అనిపిస్తుంది. ఇది అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

నిజానికి డీపీడీపీ మూల చట్టంలోనే ఈ ఉద్దేశపూర్వక అస్పష్టత కనిపిస్తుంది. అందులో "కేంద్ర ప్రభుత్వం నిర్ణయించవచ్చు" వంటి పదజాలం తరచుగా వాడారు. చట్టంలో ఉన్న ఈ అస్పష్టత నియమావళి రూపొందాక తొలగుతుందని ఆశిస్తే%-% ఇప్పుడు అలా జరగలేదు.

డీపీడీపీ నియమాలు ముఖ్యమైన విధాన నిర్ణయాలను పార్లమెంట్ నుంచి ప్రభుత్వానికి బదిలీ చేస్తాయి. వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో ఈ సౌలభ్యం అవసరమని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కేసు వారీగా నిర్ణయాలను తీసుకోవడానికి ఇది అనుకూలమని చెబుతోంది. డీపీడీపీ చట్టంలోని సెక్షన్ 36, రూల్ 22తో అనుసంధానించి చదివితే ఈ నియమం తాలూకు సౌలభ్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీని ప్రకారం ప్రభుత్వం సందర్భాన్ని అనుసరించి వేర్వేరు విధాలుగా నియమాలను అమలు చేయవచ్చు. కానీ దీనివల్ల సమానత్వ భావనకు విఘాతం కలగడమే గాక, ఇది అన్యాయమైన వ్యవహారాలకు దారితీసే అవకాశాలు కూడా ఉన్నాయి.

డీపీడీపీ చట్టాన్ని అనుసరించి%-% కేంద్ర ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత డేటాను సేకరించగల అధికారాన్ని పొందింది. సెక్షన్ 36, రూల్ 22 ప్రకారం ప్రభుత్వం 'జాతీయ భద్రత', 'దేశ సమగ్రత', 'ప్రజా ప్రయోజనాలు' వంటి కారణాలను చూపి ప్రజల సమాచారాన్ని సేకరించవచ్చు. సరిగా నిర్వచించకుండా 'జాతీయ భద్రత' వంటి పదాలను ఉపయోగించడం వల్ల, ఈ నిబంధనను సాకుగా చూపి పౌరుల అనుమతి లేకుండానే వారి వ్యక్తిగత డేటా సేకరణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగలదు. పైగా ఇలా సేకరించమని ఇచ్చే ఆదేశాలను గోప్యంగా ఉంచే హక్కు కూడా ప్రభుత్వానికి ఉంది.

దీని వల్ల పౌరులకు తమ డేటా ఎలా వాడబడుతుందో తెలిసే అవకాశం ఉండదు. ఈ సూత్రం ప్రజల గోప్యతపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే ప్రభుత్వం పెద్ద మొత్తంలో డేటాను సేకరిస్తూ, సామూహిక నిఘా కార్యక్రమాలను అమలు చేయగలదు. ఈ నిబంధనల కారణంగా సంక్షేమ పథకాల అమలులో కూడా పౌరుల డేటా సేకరణ తప్పనిసరి అవుతోంది. ఇది పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కులపై ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇలా గోప్యతను ఉల్లంఘించే నిబంధనలు సుప్రీం కోర్టు గతంలో వెలువరించిన కె.ఎస్. పుట్టస్వామి తీర్పు (2018) స్ఫూర్తికి విరుద్ధం.


డీపీడీపీ చట్టం, నియమాల ప్రకారం చట్ట ఉల్లంఘనలపై ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు, డేటా రక్షణను పర్యవేక్షించేందుకు 'డేటా ప్రొటెక్షన్ బోర్డు' ఏర్పాటు చెయ్యాలి. అయితే, బోర్డు సభ్యుల నియామక ప్రక్రియలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాగం ఏదీ లేదు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అధికారుల ఆధీనంలో ఉంటుంది. అలాగే బోర్డు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ 'ఎలక్ట్రానిక్స్ %-% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ' ఆధీనంలో పనిచేయడం కూడా బోర్డు స్వతంత్రతపై సందేహాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల బోర్డు నిర్ణయాలు ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే అవకాశాలు ఎక్కువ. అంతేగాక, డేటా ప్రొటెక్షన్ బోర్డుకు ప్రత్యేకంగా ఒక ఆఫీసు లేకుండా పని చేస్తుంది. ఫిర్యాదులు కేవలం ఆన్లైన్ ద్వారా చేయాలి. ఈ కారణంగా అట్టడుగు వర్గాల ప్రజలకు ఇది అందుబాటులో ఉండదు.

డీపీడీపీ నియమాలపై ప్రస్తుతం ప్రజల అభిప్రాయాలను కోరుతూ చేపట్టిన సంప్రదింపు ప్రక్రియ కూడా పారదర్శకత విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నది. ఈ నియమాలను కేవలం ఇంగ్లీష్, హిందీలో అందుబాటులో ఉంచారు. అంతేగాక, అభిప్రాయాలను సమర్పించాలంటే ఒక ప్రభుత్వ పోర్టల్లో ఖాతా నమోదు చేసుకోవాలి. పైగా, ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను 'గోప్య సమాచారం'గా వర్గీకరించడం వల్ల వాటి గురించి తెలుసుకునే అవకాశం లేకపోయింది. వ్యతిరేక అభిప్రాయాలపై చర్చకు అవకాశమే లేకుండా పోయింది. ఇటువంటి వ్యవహారం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తుంది, పౌరుల నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది.

డేటా లోకలైజేషన్ నిబంధనలలోనూ స్పష్టత లేదు. సేకరించిన ప్రజల డేటాను పూర్తిగా దేశంలోనే నిల్వ చేయాలా? లేక విదేశాలకు బదిలీ చేయొచ్చా? ఒకవేళ చేయొచ్చు అంటే ఏ మేరకు, ఏ అంశాలలో చేయవచ్చు? అనే విషయాలపై స్పష్టత లేదు. ఫలితంగా గూగుల్, ఫేస్బుక్ వంటి పెద్ద డేటా కంపెనీలు తీవ్ర ప్రతిఘటనలను ఎదుర్కొనే అవకాశం ఉంది.

ప్రభుత్వాలకు, పౌరులకు డేటా అత్యంత కీలకం. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధానపరమైన నిర్ణయాలకు సహాయపడుతుంది. అంతేగాక, ప్రభుత్వం తీసుకున్న చర్యల పురోగతిని అంచనా వేయడంలోనూ, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలోనూ డేటా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ ప్రస్తుత డేటా ప్రొటెక్షన్ నియమాలు ప్రజలకు సంబంధించిన డేటాపై కేంద్ర ప్రభుత్వానికి అవాంఛనీయమైన పెత్తనాన్ని కట్టబెడతాయని, ప్రజలకు మాత్రం వ్యక్తిగత డేటా రక్షణ పేరుతో సమాచారాన్ని అందకుండా చేస్తాయని ఆందోళన వ్యక్తమవుతున్నది.

స్థూలంగా చెప్పాలంటే డీపీడీపీ నియమాలు డేటా గోప్యతకు సంబంధించి ఉన్న సమస్యలను మరింత ఆందోళనకరంగా మారుస్తున్నాయి. అస్పష్టమైన పదజాలం, డేటా ప్రొటెక్షన్ బోర్డుకు స్వతంత్రత లేకపోవడం వంటి ఆందోళనకరమైన అంశాలు ఇందులో ఉన్నాయి. సరైన సంస్కరణలు లేకుండా అమలులోకి వస్తే ఈ నియమాలు ప్రజల గోప్యతను హరించడంతో పాటు డిజిటల్ గవర్నెన్స్పై నమ్మకాన్ని దెబ్బతీయగలవు. కాబట్టి డేటా ప్రొటెక్షన్ చట్టం ప్రజల గోప్యతను కాపాడగలదని, సార్వజనిక ప్రయోజనానికి దారి తీయగలదని నమ్మకాన్ని కల్పించాలి. డేటా ప్రొటెక్షన్ బోర్డు స్వతంత్ర ప్రతిపత్తిని నిర్ధారించే మార్పులు అవసరం. అలాగే, అన్ని భాషల్లో నియమాలను అందుబాటులోకి తెచ్చి విస్తృత చర్చలు నిర్వహించాలి. అలాగే సామాజిక తనిఖీలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి.



**డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

# ఉప్మా తినడం లేదా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!



ఉప్మా అంటే చాలామంది ఎక్కువగా తినడానికి మక్కువ చూపించరు. అంతేకాకుండా ఇది ఒక డైట్ ఫుడ్ బ్రేక్ ఫాస్ట్ లలో చాలా సులువుగా చేసుకునేటువంటి టిఫన్లలో ఇది కూడా ఒకటి..అతి తక్కువ సమయంలోనే దీనిని తయారు చేయడం.. ముఖ్యంగా ఉదయం పూట అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. కానీ ఇంట్లో తయారు చేసే ఉప్మాలో మాత్రం తినరు అలాగే హోటల్స్ లో ఇతరత్రా వాటిలో దొరికేటువంటి టిఫన్లను ఎక్కువగా తింటూ ఉంటారు. అయితే ఉప్మా తినడం వల్ల కలిగే పలు రకాల ప్రయోజనాలను తెలుసుకుందాం. అయితే ఉప్మాన తినడం వల్ల ఎముకలు చాలా దృఢంగా తయారవుతాయి.. గుండె మరియు ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండడానికి చాలా ఉపయోగపడుతుంది. ఉప్మాలో ప్రోటీన్స్ కూడా చాలా ఎక్కువగానే లభిస్తాయి.. దీని అతి తక్కువ నూనెతో తయారు చేయడం వల్ల ఆరోగ్యానికి సైతం హాని కలగకుండా ఉంటుందట. ఈ ఉప్మాలో శనగపప్పు, పెసరపప్పు ,పల్లీలు వంటివి వేసుకొని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలిగిస్తుంది.. వాతావరణం చల్లగా ఉన్న సమయంలో జరుగు జరం నుంచి ఉపశమనం పొందడానికి ఉప్మా అని చాలామంది సజెషన్ ఇస్తూ ఉంటారు. ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా ఉపమాన సైత తయారు చేస్తూ ఉంటారు తెలుగు రాష్ట్రాలలో అయితే ఎక్కువగా క్యారెట్ బీన్స్ బటాని తదితరు కూరగాయలను సైతం ఎక్కువగా వేసుకొని చేస్తూ ఉంటారు.అందుచేతనే ఉప్మా తినడం వల్ల శరీరానికి అవసరమైనటువంటి పోషకాలు కూడా చాలా పుష్కలంగా లభించడమే కాకుండా సులువుగా జీర్ణక్రియ మెరుగుపడుతుందట. అలాగే బరువు తగ్గడంలో కూడా ఉప్మా చాలా సహాయపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఈ రకంగా అయినా సరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఉప్మా అందుకే వారంలో కనీసం ఒక్కసారైనా సరే వీటిని చేసుకునే తినడం మంచిదని వైద్యుల సైతం తెలియజేస్తూ ఉన్నారు. మరి ఎవరైతే ఉప్మా తినకుండా ఉన్నారా వారు ఈ విషయం తెలుసుకొని తింటే ఆరోగ్యానికి మంచిది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## ఎస్సీ వర్గీకరణ ఆమోదానికి
# రంగం సిద్ధం

**ఎస్సీ వర్గీకరణ నిర్ణయానికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**సుప్రీంకోర్టు ధర్మాసన తీర్పును తూచా తప్పకుండా అమలుపరుస్తున్న ప్రభుత్వం**
**ఉషా మేరా కమిషన్ నివేదిక వర్గీకరణకు ప్రధానమైనది.**
**సబ్ కమిటీ సభ్యుల వివరాలను పరిగణలోకి తీసుకుంటున్న ప్రభుత్వం**
**ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఎన్ని అడ్డంకులు వచ్చినా వర్గీకరణను ఆపలేరు అనేది పచ్చినిజం**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 12న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా.. వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ కో చైర్మన్ గా మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,మంత్రి సీతక్క (అనసూయ) ఎంపీ మల్లు రవి మొక్కులను సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి పైన పేర్కొన్న సబ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి శమీమ్ అక్తర్ ను ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ గా నియమించడం జరిగింది. కమిషన్ అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం నేడు సోమవారం నాడు ఫిబ్రవరి 3వ తేదీన ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ తన నివేదికను సచివాలయంలోని నీటి పారుదల శాఖ మంత్రి ఛాంబర్ లో సబ్ కమిటీకి అందజేయనున్నది.. ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ నివేదిక ను సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీ సమావేశమై చర్చించి రాష్ట్ర కేబినెట్ కు సిఫారసు చేయనుంది. తదుపరి 4వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్,సబ్ కమిటీ సిఫారసులను క్యాబినెట్ లో ప్రవేశపెడుతుంది.తర్వాత అదే రోజు జరిగే శాసనసభ ప్రత్యేక సమావేశంలో వర్గీకరణ పై సబ్ కమిటీ చేసిన సిపసరసుపై లఘు చర్చ జరగనుంది. తదుపరి 3వ తేదీన నేడు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ ఇచ్చిన సిఫారసులపై సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కో చైర్మన్ దామోదర్ రాజా నర్సింహ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,మంత్రి సీతక్క, ఎంపీ మల్లు రవి పలువురు ముఖ్యుల ప్రెస్ మీట్ సచివాలయంలో ఉంటుంది. దయచేసి తప్పకుండా హాజరై కవర్ చేయగలరని విజ్ఞప్తి.

## పేరుకే గ్రంథాలయం ఎప్పుడు చూసినా తెరువని తాళం



జై భీమ్, వరంగల్ న్యూస్:

దేశాయిపేటలో చుట్టు పరిసర ప్రాంతాలలో స్కూల్ మరియు కాలేజీ మధ్యలో ఒక గ్రంథాలయం ఉండాలని గ్రామ పెద్దలు గత పది సంవత్సరాల లోపల తీర్మానించి పోచంమైదాన్ మీద ఉన్న గ్రంథాలయాన్ని దేశాయిపేటలో నిర్మాణం చేశారు అది మొదలు ఇప్పటివరకు దాంట్లో ఎలాంటి బుక్స్ గాని గ్రంథాలయ మెయింటెనెన్స్ గాని లేక ఎప్పుడు చూసినా గ్రంథాలయానికి తాళం వేసి ఉంటుంది ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నప్పుడు గ్రంథాలయాన్ని ఓపెన్ చేసి వాడుకుంటున్నారు అట్లాంటి గ్రంథాలయాన్ని చుట్టూ పరిసర ప్రాంతాల పిల్లలకు చదువుకోవడానికి జ్ఞానం పెంపొందించడానికి చదువుకోటానికి బుక్స్ మరియు దిన పేపర్స్ మెయింటెనెన్స్ నడిపించాలి వెంటనే గ్రంథాలయ అధికారులు పట్టించుకోని ఈ పరిసరాల ప్రాంతాలకు పిల్లలకు మంచి వాతావరణాన్ని అనుసరింపజేయాలని ప్రభుత్వాన్ని తెలియపరచుచున్నాము.

## దేశాయిపేటలో లక్ష డప్పులు వేల గొంతులో సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్, జై భీమ్ న్యూస్:



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయ వంతం చేయడం కొరకై దేశాయ్ పేట లో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ ప్రస్థానం వివరించి అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించి అతికించడం జరిగింది ఈ కార్యక్రమం చాతాల్ల రాహుల్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులు చాతాల్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమంలో జన్ను బండి స్వామి ఆరేపల్లి పైడి జన్ను సుబ్రహ్మణ్యం జన్ను బాబు పసునూరి ఏలియా ఆకుల జంపయ్య జే వై ఆంధ్రయ్య జన్ను అభినవ్ బెబక్క మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కదిలిస్తే కన్నీటి కథలే..

**అన్నింటా సర్కారు వైఫల్యమే!**
**కానరాని పోలీసులు, అధికారులు**
**మార్చురీల వద్ద బంధువుల పడిగాపులు**
**కుంభమేళా మిగిల్చిన చేదు అనుభవాలు**
**అక్కడ మరోసారి అగ్ని ప్రమాదంలో టెంట్లు దగ్ధం**
**తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్**
**డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల చైర్మన్**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటన మిగిల్చిన చేదు జ్ఞాపకాల నుంచి జనం ఇంకా తేరుకోలేదు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు లక్షలాదిగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడిన విషయం తెలిసిందే. దీనికి ప్రత్యక్ష సాక్షులుగా నిలిచిన కొందరు భక్తులు ఆ విషాద ఘడియలను గుర్తు చేసుకుంటూ 'భయపడ్డాం. విలపించాం. ఎవరూ మా గోడు వినలేదు.జనం పరుగులు పెడుతుంటే వారి కాళ్ల కిందే చాలా మంది నలిగిపోయారు. మా కళ్ల ముందే అంతా జరిగిపోయింది. అధికార యంత్రాంగం, పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పించింది' అని వాపోయారు.

ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన తర్వాత ఆచూకీ తెలియకుండా పోయిన తమ వారి కోసం చాలా మంది వెతుకుతూ కన్పించారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్న ఆస్పత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయిందీ రాత్రి వరకూ ప్రకటించనే లేదు. సమాచారం అడిగితే అధికారుల నుండి మౌనమే సమాధానంగా వచ్చింది. వదంతులు నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని మాత్రం చెప్పారు.

**నిద్రావస్థలో వ్యవస్థలు..**

వాస్తవానికి కుంభమేళాపై ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం విస్తృత ప్రచారం చేసింది. సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ప్రతి దానికీ లెక్కలు చెప్పారు. ప్రత్యేక రైళ్లు ఎన్ని వచ్చాయి? వాటిలో ఎంత మంది ప్రయాణించారు? ఎంత మంది స్నానాలు చేశారు?%ొ%ఇలా ప్రతి రెండు గంటలకూ ఓ బులెటిన్ విడుదలయ్యేది. కానీ తొక్కిసలాట తర్వాత మృతులు, గాయపడిన వారి సమాచారం అందించడానికి అనేక గంటల సమయం పట్టింది. మృతులు, క్షతగాత్రులు, జాడ తెలియకుండా పోయిన వారి వివరాల కోసం బంధువులు, స్నేహితులు ఇటూ అటూ పరుగులు తీస్తూ అల్లాడిపోయారు.

**కట్టలు తెంచుకున్న ఆగ్రహం..**

'నా సోదరి రేణు ఆచూకీ తెలియడం లేదు' అని అజరు కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాగరాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రి మార్చురీ ఎదుట ఆయన ఆత్రుతగా ఎదురు చూస్తూ కన్పించారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నానని, సమాచారం చెప్పాలని పోలీసులను వేడుకున్నానని, క్యూలో నిలబడి వేచి ఉండమని వారు సలహా ఇచ్చారని తెలిపారు. 'ఆస్పత్రికి ఎన్ని మృతదేహాలు వచ్చాయో వారికి తెలియదా? వారి వద్ద సమాచారమే లేదా?' అని తిరుపతికి చెందిన మనీష్ పాండే ఆగ్రహంతో ప్రశ్నించారు. ఆయన కూడా తన సోదరి కోసం వెదుకుతున్నారు. ఘటనా స్థలంలో చెప్పులు, బట్టలు, నీటి సీసాలు, వ్యక్తిగత సామగ్రి%ొ%ఇలా అన్నీ చెల్లాచెదురుగా కన్పించాయి. పోలీసులు మానవ హారాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు కొంత వరకూ ప్రయత్నించారు. లౌడ్‌స్పీకర్లలో సూచనలు అందించారు. అయినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

**ఏం జరిగింది?**

త్రివేణీ సంగమంలో అసలు ఏం జరిగిందనే విషయంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమం వద్దకు జనం ఒక్కసారిగా భారీ సంఖ్యలో తరలి వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘాట్‌లో ప్రవేశించేందుకు ఏర్పాటు చేసిన నాలుగు గేట్లలో మూడింటిని మూసేశారని కొందరు చెప్పారు. దీంతో తెరిచి ఉంచిన ఒకే గేటు వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. స్నానాలు చేసే తొందరలో కొందరు బారికేడ్లను పడదోసి లోపలికి పరుగులు తీశారు. 'తోపులాట జరిగింది. కర్రలతో కట్టిన బారికేడ్ విరిగింది. చాలా మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు' అని 60 ఏండ్ల బేరీ దేవి చెప్పారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారిలో ఆమె భర్త కూడా ఉన్నారు. తాను ముందుగా ఆస్పత్రికి వెళ్లానని, అక్కడి వారు తనను మార్చురీ వద్దకు పంపారని విలపిస్తూ అన్నారు.

తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి సమీపంలోని పిల్లర్ నెంబర్ 147 వద్ద గందరగోళం నెలకొన్నదని మరి కొందరు తెలిపారు. తన తల్లి మృతదేహం కోసం మార్చురీ వద్ద వేచి ఉన్న జయప్రకాష్ సోనీ మాట్లాడుతూ భక్తుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగిందని చెప్పారు. 'రాత్రి 1-1.30 గంటల సమయంలో జనం ఇక్కడికి పరుగులు పెడుతూ వచ్చారు. అప్పుడు పోలీసులు ఎవరూ లేరు. తొక్కిసలాటలో కొందరు కింద పడిపోవడం, ప్రజా సమూహం వారిని తొక్కుకుంటూ వెళ్లడం జరిగింది. మా నాన్న, పిల్లలు తప్పించుకోగలిగారు కానీ అమ్మ బయటపడలేక పోయింది. జనం ఒక్కసారిగా మీద పడడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది' అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. 'రాత్రి 12.30 గంటల సమయంలో స్నానాలు చేయడానికి 20 మందిమి వచ్చాము. అప్పుడే జనం ఓ ప్రవాహంలా వచ్చి పడ్డారు.



కొద్ది నిమిషాల వ్యవధిలోనే మా బంధువు ఒకరు చనిపోయారు' అని దేవ్‌కీ రాజ్‌పుట్ చెప్పారు.

**కన్నీటి అనుభవాలు..**

తొక్కిసలాటలో కింద పడిపోయిన వారిని తొక్కుకుంటూ జనం పరుగులు పెడుతుంటే పరిస్థితిని అదుపు చేసే వారే కరువయ్యారు. తొక్కిసలాటలో కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. బతికి బయటపడినా ఇప్పుడు తమ వద్ద డబ్బు లేదని, ఫోన్ కూడా పోయిందని, ఇంటికి తిరిగి ఎలా వెళ్లాలో తెలియడం లేదని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. భార్య చేతిని పట్టుకొనే ఉన్నానని, అయితే తొక్కిసలాటలో తన చేతి నుండి ఆమె పట్టు జారి పోయిందని చివరికి ప్రాణాలు కోల్పోయిందని బల్జీత్ సింగ్ చెప్పారు. 'తొక్కిసలాటలో అరగంట సేపు చిక్కుబడి పోయాను. చివరికి ఎలాగో బయటపడే సరికే నా భార్య విగతజీవిగా మారింది' అని పూల్ చంద్ విశ్వకర్మ తెలిపారు. ఇలా ప్రయాగరాజ్‌లో ఎవరిని కదిలించినా కన్నీటి కథలు, వ్యథలే విన్పించాయి. మృతదేహాలను తీసుకొని స్వస్థలాలకు బయలు దేరే వారు కొందరైతే వాటి కోసం ఆస్పత్రుల వద్ద ఇప్పటికీ పడిగాపులు కాస్తున్న వారు మరి కొందరు. అసలు అయిన వారి ఆచూకీయే లభించక తల్లడిల్లిపోతున్న వారు ఇంకొందరు. వారిని ఊరడించే వారు కానీ, ఓదార్చే వారు కానీ కన్పించడం లేదు.

**మరోసారి అగ్ని ప్రమాదం..**

కుంభమేళాలో మరోసారి అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్-22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో దాదాపు 15 గుడారాలు కాలిపోయాయి. అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు వెల్లడించారు. అయితే 11 రోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు వ్యాపించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో 18 టెంట్లు దగ్ధమయ్యాయి.

**తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్..**

తొక్కిసలాటలో 30మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ వ్యాజ్యం నేపథ్యంలో తొక్కిసలాటపై యూపీ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పిం చాల్సి ఉంటుంది.

# వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**పలువురికి షో కాజ్ నోటీసులు జారీ.**
**నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

వరంగల్ జిల్లా(నెక్కొండ) జై భీమ్ న్యూస్ 2025

ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గృహాలలో నిర్వహణ సక్రమంగా జరగకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు అధికారులు, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. నెక్కొండ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, నూతన మెనూ ప్రకారం ఈరోజు మటన్ కు బదులుగా చికెన్ వడ్డించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపల్ లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. కెజిబివిలో భోజనం నాణ్యతతో సక్రమంగా అందించడం లేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, నాణ్యతో రుచికరమైన ఆహారం అందియ్యాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోవడంపై అకౌంటెంట్ కు, వార్డెన్ కు, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఏటీపీ ప్రదీపాకు, ప్రిన్సిపల్కు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా కేజీబీవీ నెక్కొండలో సక్రమంగా స్టోర్ రూమ్ నిర్వహించకపోవడం, ఉడకని అన్నం పిల్లలకు పెట్టడం, మెను ప్రకారం విద్యార్థులకు మటన్ పెట్టకపోవడం, ఉపాధ్యాయులు సక్రమంగా బోధించకపోవడం, క్రీడా పరికరాలు అందించడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రత్యేక అధికారికు, గణిత శాస్త్రాల టీచర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు. కెజిబివి లో ప్రిన్సిపల్, రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో వార్డెన్ అనధికారికంగా విధులకు గైరుహాజరు అవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్ షో కాజ్ నోటీసులు జారీ చేశారు. వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు. వసతి గృహాల్లో మనమ్మతులు చేయుటకు గాను మండల ప్రత్యేక అధికారి బృందం వసతి గృహాలను పరిశీలించి చేయాల్సిన మరమ్మత్తులు నివేదిక వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఎన్నికల రాష్ట్రాలకు వరాలు..

**పరోక్ష పన్నుల మోత..**
**ఉసూరుమనిపించిన కేంద్ర బడ్జెట్**
**డాక్టర్, బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

**ఆదాయజీవి ఆదా ఖుషీ**
**8వసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల**
**12 లక్షల ఆదాయం వరకు 'నో ట్యాక్స్'**
**కొత్త పన్ను విధానంలోనే శ్లాబుల సవరణ**
**వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ మినహాయింపు లక్ష**
**పరోక్ష పన్నుల బాదుడు కొనసాగింపు**
**పెరుగుతున్న ద్రవ్యోల్బణం కట్టడికి చర్యల్లేవ్**
**సుంకాల మోత తగ్గించే నిర్ణయాలూ నిల్**
**ఉద్యోగ కల్పన ఊసెత్తని బడ్జెట్ ప్రసంగం**
**ఉపాధిహామీకి ఈసారీ నిధుల పెంపులేదు**
**ప్రజా బడ్జెట్ అన్న ప్రధాని.. విపక్షాల పెదవివిరుపు**



కేంద్ర బడ్జెట్ ఉసూరుమనిపించింది. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు వరాలు, ప్రత్యక్ష పన్నులపై కొంత మినహాయింపులు తప్పించి బడ్జెట్‌లో చెప్పుకోదగ్గ అంశాలు కనిపించలేదు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు చర్యలు లేవు. వృద్ధికి ఊతమిచ్చే నిర్ణయాలేమీ ప్రకటించలేదు. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చి వేతనజీవికి కొంత ఊరట కలిగించినా, దేశంలో ప్రతి పౌరుడిపై పడే పరోక్ష పన్నుల మోతను మాత్రం తగ్గించే ప్రయత్నం జరగలేదు.

మందగమనంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టే ప్రయత్నాలు బడ్జెట్‌లో కనిపించడం లేద నే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపొందించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.

**ద్రవ్యోల్బణం కట్టడికి లేని చర్యలు..**

దేశంలో విజృంభిస్తున్న ద్రవ్యోల్బణం ఇప్పుడు ప్రధాన సమస్య. ద్రవ్యోల్బణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు జరుగుతున్న ముప్పు అంతా ఇంతా కాదని నిపుణులు చెప్తున్నారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉం టేనే వృద్ధికి ఆస్కారం ఉంటుందని, కొనుగోలుదారుల వినిమయ శక్తి పుంజుకోగలదని గుర్తుచేస్తున్నారు. కేవలం అధిక ధరల కారణంగానే రెండేండ్లుగా రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతకు దూరంగా ఉందని, అలాంటిది బడ్జెట్‌లో ధరల కట్టడికి తీసుకున్న చర్యలు శూన్యమని పెదవి విరుస్తున్నారు. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా దిగివస్తుందని చెప్తున్నారు.

**కొనసాగిన సుంకాల మోత..**

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ), కస్టమ్స్-ఎక్సైజ్ సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉన్నదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నా బడ్జెట్‌లో ఈ మేరకు నిర్ణయాలు లేవు. సుంకాల ప్రభావం ప్రజల జీవన వ్యయాలు, పొదుపు-పెట్టుబడులపై పెద్దఎత్తున ఉంటుంది. పెట్రోల్, డీజిల్ నుంచి స్టీల్, సిమెంట్ వరకు అన్నింటిపైనా జీఎస్టీని బాదేస్తున్నారని, విదేశాల నుంచి భారత్‌లోకి వస్తున్నవాటిపై కస్టమ్స్, ఎక్సైజ్ సుంకాల విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడుతున్నారు.

**వేతన జీవికి కొంత ఊరట..**

12 లక్షల వరకు వార్షిక ఆదాయం పొందేవారికి ఆదాయ పన్ను నుంచి కేంద్రం మినహాయింపు ఇచ్చిది. ఈ నిర్ణయంతో కోటి మంది ప్రజలు పన్ను కట్టాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రస్తు తం ఉన్న ఆదాయ పన్ను శ్లాబ్‌లను మారుస్తున్నట్టు చెప్పారు. దీంతో 80 శాతానికి పైగా పన్ను చెల్లింపుదారులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. బడ్జెట్‌లో టీడీఎస్, టీసీఎస్ మినహాయింపు పరిమితులను పెంచారు. సీనియర్ సిటిజన్లకు వార్షిక వడ్డీ ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని లక్షకు పెంచుతున్నట్టు నిర్మల ప్రకటించారు. ఇంతకుముందు ఇది రూ.50 వేలుగానే ఉన్నది.

**మేలు జరిగేది ఎంత మందికి?..**

ఆదాయ పన్నుపై బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలతో లబ్ధి కలిగేది చాలా తక్కువ మందికే. దేశంలో ఏటా ఆదాయ పన్ను రిటర్నును దాఖలు చేసేవారు 6 శాతాన్ని మించడం లేదు. వీరిలో నిల్ శ్లాబ్‌లో ఉన్నవారి సంఖ్యే 70 శాతానికిపైగా ఉంటున్నది. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం ఎందరికి లాభమని ఆర్థిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

**సభ నుంచి విపక్షాల వాకౌట్..**

బడ్జెట్ ప్రసంగం వేళ శనివారం లోక్‌సభలో విపక్షాలు నిరసనగా దిగాయి. కొద్ది సేపు సభ నుంచి వాకౌట్ చేశాయి.

**బీహార్‌కు వరాలు..**

జేడీయూ అధినేత నితీశ్‌కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబును మురిపించడానికి ప్రధాని మోదీ తీవ్రంగా శ్రమించారు. మిత్రపక్షాలను కాపాడుకోవాలనే తాపత్రయం బడ్జెట్‌లో అడుగడుగునా ప్రతిబింబించింది. బీహార్, ఏపీకి బడ్జెట్‌లో అగ్రతాంబూ లం ఇవ్వడమే ఇందుకు రుజువు. బడ్జెట్‌లో బీహార్‌కు దక్కినంత ప్రాధాన్యం మరే రాష్ట్రానికి దక్కలేదు. విపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలకు మాత్రం కేంద్రం ఎప్పటిలాగే మొండిచేయి చూపించింది. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల పేర్లు కూడా బడ్జెట్ ప్రసంగంలో వినపడకపోవడం గమనార్హం.

**డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం 47 వేల కోట్లు!..**

ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా వదిలించుకోవాలని చూస్తున్న నరేంద్ర మోదీ సర్కార్ వచ్చే ఏడాది కూడా భారీ స్థాయిలో వాటాలను విక్రయించడానికి సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో పీఎస్‌యూలో వాటాల విక్రయం ద్వారా రూ.47 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తున్నది. వ్యవసాయాన్ని, తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు ప్రకటించింది.

రైతులకు సంబంధించిన కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.5 లక్షలకు పెంచింది. కోటి మంది గిగ్ వర్కర్లకు గుర్తింపు, బీమాను కల్పించనుంది. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించే ప్రయత్నం చేసింది. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులపై పరిమితిని తొలగించింది. అణు విద్యుత్తు రంగంలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు పచ్చజెండా ఊపింది. ఇక, మూలధన వ్యయాన్ని కేంద్రం స్వల్పంగా పెంచింది.

**వరుసగా 8వసారి నిర్మల 'పద్దు'..**

ఆర్థిక వ్యవస్థ మంద గమనం, పన్నుల్లో కోత విధించాలని మధ్య తరగతి డిమాండ్ చేస్తున్న వేళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం వరుసగా 8వసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీంతో పదిసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డుకు ఆమె చేరువగా వచ్చారు. నిర్మల దేశానికి తొలి పూర్తికాల ఆర్థిక మంత్రిగా గుర్తింపు పొందారు. 2019లో ఆమె మోదీ రెండోసారి అధికారంలో వచ్చినప్పుడు ఆర్థిక మంత్రి అయ్యారు. సుదీర్ఘ సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు ఆమె పేరిటే ఉంది. 2020లో ఆమె 2.40 గంటల పాటు పద్దును చదివారు.

**గురజాడ మాట.. బడ్జెట్‌కు బాట..**

ప్రముఖ తెలుగు కవి గురజాడ అప్పారావు చెప్పిన 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' సూక్తితో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం కేంద్ర బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని చెప్పారు. తెలుగింటి కోడలైన నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగాన్ని తెలుగు కవి సూక్తితో ప్రారంభించడం విశేషం. గురజాడ అప్పారావు స్వాతంత్ర్యానికి పూర్వం బాల్య వివాహాలకు, కన్యాశుల్కానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్తగా కీర్తి పొందారు.

కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి ఇక 5 లక్షలు
అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు
కోటి మంది గిగ్ వర్కర్లకు హెల్త్‌కేర్ ప్లాన్
సంస్కరణలు అమలు చేస్తే రాష్ట్రాలకు రుణం
బీహార్‌కు పెద్దపీట.. ఏపీకి వరాల జల్లు
బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు
డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం 47 వేల కోట్లు!
వచ్చే వారం కొత్త ఆదాయపన్ను బిల్లు
మొత్తం బడ్జెట్ 50,65,345 కోట్లు
రెవెన్యూ వసూళ్లు 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు 5,83,000 కోట్లు



**డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

# తెలంగాణ కులాల వారీగా సర్వే వివరాలు

**కులగణన నివేదికలు నిజాలు**
**సామాజిక ఆర్థిక రాజకీయ కుల గణన ప్రకారం**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కులాల వారిగా కులగణన సర్వే పూర్తయినట్లు రాష్ట్ర కులగణన కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,వైస్ చైర్మన్ మంత్రి దామోదర రాజనర్సింహ నివేదికను సిద్ధపరిచి వివరాలు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర అత్యవసరంగా ఈ నెల నాలుగున అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. కేంద్రానికి మొట్టమొదటి కులగణన సర్వే నివేదికను పంపిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. అసెంబ్లీలో ఆమోదం తెలిపి కులాల జనాభా నివేదిక ఆధారంగా హక్కులను కల్పించే విధంగా నిర్వహించబడిన కులగణన సర్వే నివేదిక పట్ల మేధావులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యధికంగా 56. 34 శాతం జనాభా కలిగిన బీసీలు హక్కులలో వెనుకబడినారని కులగణన సర్వే నిర్వహించడం హర్షనీయం.ఈ కుల వర్గీకరణ చివరి దశకు చేరుకోవడంతో ఉషా మేర కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తుంది. అన్ని కులాల వారిగా కులగణన సర్వే వివరాలు క్రింద పరిశీలించగలం.

బీసీలు: 1,64,09,179 (46.25శాతం)
బీసీ ముస్లింలు: 35,76,588 (10.08శాతం)

**మొత్తం బీసీలు ...:**

46.25శాతంతొ 10.08శాతంకలుపుకొనగా (56.34శాతం)
1 కోటి 99 లక్షల 85 వేల 767 వందలు
ఎస్సీలు: 61,84,319 (17.43శాతం)
ఎస్టీలు : 37,05,929 (10.45శాతం)
మొత్తం ముస్లింలు: 44,57,012 (12.56శాతం)
బీసీ ముస్లింలు: 35,76,588 (10.08శాతం)
ఓసీలు ముస్లింలు: 8,80,424 (2.48శాతం)
ఇతర ఓసీలు: 44,21,115 (13.31శాతం)

**మొత్తం ఒసీ జనాభా:**

53 లక్షల 01530
13.31శాతంతో 2.48శాతం కలుపుకోనగా (15.79శాతం)

# వైకల్యాన్ని జయించే దివ్య శక్తి దివ్యాంగులకే ఉంటుంది

**వారి సంక్షేమానికి రాష్ట ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది**
**రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యం**
**ప్రభుత్వం ఇవ్వబోయే ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తాం**
**ఉచిత ప్రయాణంతోపాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత దక్కేలా చూస్తాం**
**దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దివ్యాంగులకు దైవం తరఫున దివ్య శక్తి ఉంటుందని, వైకల్యాన్ని జయించి రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యమని సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కళాభారతిలో ఆదివారం జరిగిన దివ్యాంగుల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పరిస్థితుల్లో అంగవైకల్యం కలిగినప్పటికీ దానిని భర్తీ చేసేందుకు ఆత్మవిశ్వాసం తో పాటు ఏదో ఒక రంగంలో ప్రతిభను భగవంతుడు ప్రసాదిస్తాడన్నారు. పాటలైనా ఆటలైన ఎలాంటి నైపుణ్యాలను ప్రదర్శించిన ప్రకృతి ప్రసాదించిన వరం లాగా సకలాంగులను మైమరిపించే విధంగా అబ్బురపరిచే ప్రతిభ ఉంటుందన్నారు. అన్ని ఉండి కూడా ఆత్మవిశ్వాసం లేకుంటే శూన్యమన్నారు. ఆత్మవిశ్వాసంతో బ్రతికే వారిలో దివ్యాంగులు ముందంజలో ఉంటారని వైకల్యాన్ని జయించి సమాజంలో దివ్యాంగుల పాత్ర గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఇందులో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం ప్రభుత్వ పారదర్శకతకు సంకేతమన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాన హక్కులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని తల్లి వలె చూసుకుంటుందన్నారు. వికలాంగులకు రూ.4000పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగా త్వరలో అమలు చేయబోతుందన్నారు. మీకు ఏఇబ్బంది వచ్చినా..ఎలాంటి సమస్యలు ఉన్నా నేనున్నానంటూభరోసా కల్పించి, సుడా కార్యాలయానికి వచ్చి తన సేవలను వినియోగించుకోవాలని, చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పగానే దివ్యాంగులు కరతాల ధ్వనులతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని ఆర్తీ సాహు ఆత్మహత్య

**తోటి విద్యార్థి వేధింపులే కారణమని పేరెంట్స్ పోలీసులకు పిర్యాదు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని ఆర్తీ సాహు ఆత్మహత్య కలకలం సృష్టిస్తుంది. మరో వైద్య విద్యార్థి వేదింపుల వల్లే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆర్తీ సాహు పెరెంట్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. హైదరాబాద్ నాంపల్లి అబిడ్స్ ప్రాంతానికి చెందిన రాజేంద్ర సాహు కూతురు ఆర్తీ సాహు ప్రతిమ మెడికల్ కళాశాలలో పిజీ సెకండియర్ పల్మనాలోజి చదువుతున్నారు. జనవరి 30న హాస్టల్ రూమ్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తమ కూతురు ఆత్మహత్యకు తోటి వైద్య విద్యార్థి ఆశిష్ కారణమని ఆర్తీ సాహు తండ్రీ రాజేంద్ర సాహు పోలీసులకు పిర్యాదు చేశారు. రెండు మాసాల క్రితం చెంపమీద కొట్టాడని తమ కూతురు చెప్పిందని పిర్యాదు లో పేర్కొన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులు అశీష్ ఇంటికి వెళ్ళగా తన కూతురు వెళ్ళకపోవడంతో తమ ఇంటికి ఎందుకు రాలేదని ఆర్తీ సాహు ను ఆశిష్ కోప్పడడంతో 29న ఒంటరిగా ఆశిష్ ఇంటికి వెళ్ళి హాస్టల్ కు తిరిగొచ్చి మరుసటి రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. డాక్టర్ ఆశిష్ పై అనుమానాలు ఉన్నాయని విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.






జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా మూడు నియోజకవర్గాల కమిటీలు రద్దు

**వరంగల్, జై భీమ్ న్యూస్:**

రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సూచన మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు ఆదేశాలతో బహుజన సమాజ్ పార్టీ క్రమశిక్షణ చర్యలు పై వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గ కమిటీని మరియు వర్ధన్నపేట నియోజకవర్గ కమిటీని వరంగల్ తూర్పు నియోజకవర్గ కమిటీని పూర్తిగా తొలగించారు ఇకపై ఎవరైనా మేము నియోజకవర్గ అధ్యక్షుడమని ప్రభుత్వ కార్యాలల్లో ప్రైవేటు సంస్థలలో పార్టీ పేరు చెప్పుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

## బీసీ రాజ్యాధికారాన్ని సాధించే వరకు విశ్రమించను

**ఆర్ ఆర్ పిఎస్ అధ్యక్షుడు సైకిల్ యాత్ర సారథి చాపర్తి కుమార్ గాడ్గే**



**హనుమకొండ, జై భీమ్ న్యూస్:**

జనాభాలో 65 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు రాజ్యాధికారాన్ని సాధించేంతవరకు తాను చేస్తున్న పోరాటాన్ని విశ్రమించేది లేదని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సైకిల్ యాత్ర రథసారథి చాపర్తి కుమార్ గాడ్గే స్పష్టం చేశారు ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన బిసి యుద్ధభేరి మహాసభలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రాజ్యాధికారం కోసం గతంలో 450 కిలోమీటర్ల పాదయాత్ర చెశానని అనంతరం కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 17 రోజులపాటు ఆమరణ దీక్ష చేశానని గత 13 రోజులుగా రచ్చబండ కాడ రచ్చ చేద్దాం బీసీ రాజ్యాధికారాన్ని సాధిద్దాం అన్న నినాదంతో జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థానమైన జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుండి బత్తిని మొగిలయ్య గౌడ్ అమరత్వం పొందిన ఖిలా వరంగల్ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టానని గుర్తు చేశారు రానున్న రోజుల్లో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికారాన్ని సాధించడానికి పోరాడుతానని ఆయన తెలిపారు.

## మృతదేహంతో 8 రోజులు ఇంట్లోనే ఇద్దరు కుమార్తెలు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలోని వారసిగూడలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. లలిత అనే 50 ఏళ్ల మహిళ ఇంట్లో గుండెపోటుతో మరణించింది. అయితే దహన సంస్కారాలకు డబ్బులు లేకపోవడంతో 8 రోజుల పాటు ఆమె మృతదేహం ఇంట్లోనే ఉండిపోయింది. ఆ మహిళ ఇద్దరు కుమార్తెలు మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచేశారు. ఆమె మృతిపట్ల స్పందించని కుటుంబ సభ్యులు దహన సంస్కారాలకు డబ్బులు లేని కారణంగా మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచారని తెలుస్తోంది. ఆ క్రమంలో మహిళ ఇద్దరు కుమార్తెలు కూడా 8 రోజుల పాటు ఆమె మృతదేహంతోనే జీవించారు.

**పరిస్థితి గురించి..**

ఈ క్రమంలోనే వారు సహాయం కోసం స్థానిక ఎమ్మెల్యే వద్దకు వెళ్లారు. ఎమ్మెల్యే వారి దయనీయ స్థితి గురించి తెలుసుకుని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆ తర్వాత వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఈ ఘటనపై స్పందించిన స్థానిక పోలీస్ అధికారులు, లలిత మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్ కోసం పంపించారు. దీంతో పాటు వారి కూతుర్లను, కుటుంబ సభ్యులను విచారించడం ప్రారంభించారు. ఇంట్లోనే మృతదేహం ఉంచుకోవడం గురించి విచారణ చేస్తున్నారు.

**ఆ విషయాల గురించి కూడా..**

అయితే అసలు ఈ విషయం గురించి ఆ కుమార్తెలు వారి కుటుంబ సభ్యులకు చెప్పారా లేదా, వారం రోజులకుపైగా ఆ మహిళ మృతదేహం ఇంట్లోనే ఎలా ఉంచుకున్నారు. పక్కింటి వారు లేదా స్థానికులకు ఈ విషయం గురించి తెలుసా అనే కోణంలో కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. మృతదేహాన్ని ఇంట్లో ఉంచుకుని ఆ కుమార్తెలు వారం రోజులకుపైగా అనుభవించిన ఇబ్బందుల గురించి స్థానికులు అనేక విధాలుగా చర్చిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసుల విచారణ నేపథ్యంలో త్వరలో మరింత సమాచారం తెలియనుంది.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది.

# యాసంగిలో అరిగోస..


**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

యాసంగి సీజన్ రైతులకు అరిగోసను చూపిస్తున్నది. వ్యవసాయం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఒకటేమిటీ అనేక కష్టాలు రైతన్నలకు సవాళ్లా నిలుస్తున్నాయి. ఎప్పటిలాగే ప్రయివేటు వడ్డీల బారీన పడుతున్నారు. అప్పుల తిప్పలు తప్పడం లేదు. రైతు సంక్షేమ పథకాల అమలు ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది. ఒక్కో రైతుకు రూ.12 వేలకు లోబడి రుణమాఫీ చేయడానికి రూ.49,500 కోట్లు అవసరం. కేంద్ర సర్కారు సహాయ నిరాకరణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైంది. అలాగే సాగునీటి సమస్యలూ వేధిస్తున్నాయి. లక్షల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత కూడా సాగునీటి ఇబ్బందులు ఇంకా తలెత్తడం, కొనసాగుతుండటం ఆందోళనకరం. భూగర్భజలాలు పడిపోవడం, మోటార్లు కాలిపోవడం సర్వసాధారణమైంది. బోర్లు ఎండిపోయి, మోటార్లు కాలిపోయి పంటలు నీటి ఎద్దడికి గురవుతున్నాయి. సకాలంలో ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతు కాక, లోవోల్టేజీ సమస్యలతో రైతులు కష్టాలకడలిలో ఉండిపోతున్నారు. యాసంగి నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో ముందస్తుగా సాగుచేయడంతో ప్రత్యేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవరు. ఒకవేళ తెరిచినా పనితీరు అంతంతే. కనీస మద్ధతు ధరల కంటే తక్కువకు ప్రయివేటు మిల్లర్లకు అమ్మి నష్టపోవాల్సి వస్తున్నది. ఆరుగాలం పడ్డ శ్రమను కోల్పోతారు. దోపిడీకి గురయ్యే పరిస్థితి. కేంద్రాలను కొద్దిరోజులు ఉంచి ఆ తర్వాత మూసేస్తారు. ఆలస్యంగా వచ్చిన పంటలను చచ్చినట్టు బయట అమ్ముకోవాల్సిందే. మరోదారిలేదు. దీంతో కనీస మద్దతు ధరకు ఇరవై శాతం మేర తక్కువకు విక్రయించాల్సి వస్తున్నది.ప్రభుత్వ ప్రణాళిక సరిగ్గా లేకపోవడంతో నష్టం రైతుల నెత్తిమీద పడుతున్నది. వేరుశెనగ రైతులకు కొనుగోలు కేంద్రాలు లేక, మద్దతు ధర అందక అవస్థలు తప్పడం లేదు. సహకరించడంలో సర్కారీ మార్కెట్ విఫలమవుతున్నది. సాధారణంగా అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు యాసంగి సీజన్ ఉంటుంది. మొత్తం పంటల్లో డెబ్బయి ఎనిమిది శాతం మాత్రమే ఖాస్తులోకి వచ్చింది. వరిసాగు తగ్గింది. ఇతర ఆహార ధాన్యాల సాగు 79 శాతానికి పడిపోయింది. వ్యవసాయానికి గానీ, రైతులకుగానీ సాయం సమయానుకూలంగా చేరడం లేదు. రైతు భరోసా దగ్గర నుంచి రుణమాఫీ వరకు అమల్లో విపరీతమైన జాప్యం చోటుచేసు కుంటున్నది. రుణమాఫీ అరవైశాతం మంది రైతులకే వర్తిస్తుండగా, మిగిలిన వారికి ఉత్తచెయ్యే. అలాగే కొంత మంది రైతులకు రెన్యూవల్ చేయకపోవడంతో కొత్తగా సహకార అప్పులు సైతం పుట్టడం లేదు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలి వ్వడంలో తాత్సారం చేస్తున్నది. 2023 నుంచి ఇప్పటివరకు నాలుగు వందల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు మీడియాలో వార్తలొచ్చాయి. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తుండటం ఆందోళనతోపాటు ఆవేదన కలిగించేదే. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రైతన్నలవి ఆత్మహత్యలు కాదనీ, సర్కారీ హత్యలేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. మెదక్, ఆదిలాబాద్, హన్మకొండ, మహబూబాబాద్, వరం గల్, జనగామ, నల్లగొండ, సిద్ధిపేట, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో రైతులు విగతజీవులవు తుండటం దురదృష్టకరం. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ 'రైతుడిక్లరేషన్'లో రుణమాఫీ, రైతుభరోసా, కౌలురైతులతోపాటు భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తానంది. కాగా ఈ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు వెనుకపడిందనే చెప్పొచ్చు. ఈ పరిస్థితుల్లోనే ప్రతిపక్షాలు అన్నివైపులనుండి ఆరోపణలు, విమర్శలు మూటకట్టుకుంటున్నది.ప్రాజెక్టుల నిర్వహణ లోనూ నిర్లక్ష్యం కనిపిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు యాసంగినీ ప్రభావితం చేస్తున్నాయి. నియంత్రణలో వ్యవసాయ శాఖ వైఫల్యం కండ్లకు కడుతున్నది. మార్కెట్లో సరైన ధరల్లేక రైతులు నల్లగొండ, యాదాద్రి-భువనగిరి, మహబూబాబాద్, నాగర్కర్నూల్, వనపర్తి, మహబూబ్నగర్ రైతులు రోడ్లమీదకొచ్చి ఆందోళనలు, ధర్నాలకు దిగారు. ఎప్పటిలాగే కేంద్రంలోని మోడీ సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది ఏండ్ల తరబడి చోద్యం చూస్తున్నది. 'నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు' అనేలా ప్రవర్తిస్తున్నది. ఫసల్బీమా యోజనలో పసలేకుండా పోయింది. ఈ పథకం అక్కరకురాని చుట్టమైంది. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డును మంజూరుచేసినా, పసుపు పంటకు కనీస మద్దతు ధరను కేంద్రం ప్రకటించక పోవడం గమనార్హం.




## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

# ప్రతిరోజూ గ్రీన్ టీ తాగితే ఏమవుతుందంటే?



గ్రీన్ టీ తాగే ట్రెండ్ ప్రస్తుతం బాగా పెరిగింది. ఫ్యాటీ లివర్ ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం గ్రీన్ టీని తయారు చేసి తాగడం చేస్తున్నారు ప్రజలు. చాలామంది గ్రీన్ టీ బరువు తగ్గడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని నమ్ముతారు. ఇది జీవక్రియ రేటును సరిచేయడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీన్ని రోజూ సరైన మోతాదులో తీసుకుంటే, దాని ప్రభావం వల్ల ముఖంలో కూడా మంచి రూపం కనిపిస్తుంది. ఆరోగ్య నిపుణులు, డైటీషియన్లు కూడా ప్రతిరోజూ ఈ హెల్తీ డ్రింక్ తాగాలని సూచిస్తున్నారు. అయితే, గ్రీన్ టీ వినియోగానికి సంబంధించి ప్రజల మనస్సులో చాలా ప్రశ్నలు ఉన్నాయి. అందులో ఖచ్చితంగా తలెత్తే ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే.. అది ఎక్కువగా తాగడం వల్ల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటుందని. ఇకపోతే, గ్రీన్ టీ తాగడానికి సంబంధించిన కొన్ని తప్పులు, ముఖ్యమైన విషయాలనుచూస్తే.. వేసవిలో దీన్ని ఎక్కువగా తాగడం వల్ల ఒక్కోసారి ముక్కు నుంచి రక్తం లేదా ఇతర హాని కలుగుతుందని ఆయుర్వేద నిపుణులు తెలిపారు. చలికాలంలో కూడా దీన్ని ఒకటి లేదా రెండు కప్పులు మాత్రమే తాగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి ఎక్కువ కప్పులు తాగుతారు. దాని కారణంగా వారికి జీర్ణ సమస్యలు మొదలవుతాయి. కొంతమంది రోజు మొత్తంలో టీ, కాఫీ, గ్రీన్ టీ ఇలా అన్ని తాగుతుంటారు. ఆయుర్వేద నిపుణులు ఈ అలవాటును పెద్ద తప్పుగా పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల మీ శరీరానికి లాభానికి బదులు హాని కలుగుతుందని అంటున్నారు. ఒకవేళ కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలున్న వారు పొరపాటున కూడా గ్రీన్ టీని తాగకూడదు. ఇలా చేయడం వల్ల పొట్ట ఆరోగ్యం పాడవుతుంది. అజీర్తి సమస్య ఉన్న వ్యక్తులు దానిని మీ నుండి దూరంగా ఉంచాలి.

# ఈ లక్షణాలు ఉంటే కిడ్నీ క్యాన్సర్ కావచ్చు



ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ క్యాన్సర్ వేగంగా పెరుగుతోంది. కిడ్నీలో ఉండే అనారోగ్యకరమైన కణాలు అనియంత్రితంగా పెరగడం, కణితి రూపంలో ఉన్నప్పుడు ఈ వ్యాధి సంభవిస్తుంది. ఈ వ్యాధి ఏ వయస్సులోనైనా సంభవించవచ్చు. కానీ ప్రజలలో పెరుగుతున్న వయస్సుతో ప్రమాదం పెరుగుతుంది. స్త్రీల కంటే పురుషులకు కిడ్నీ క్యాన్సర్ వచ్చే అవకాశం రెండింతలు. ప్రారంభ దశలలో మూత్రపిండ క్యాన్సర్ లక్షణాలు కనపడవు. కాబట్టి అంత సులువుగా కనిపెట్టలేము. ఇకపోతే, మూత్రపిండాల క్యాన్సర్ ప్రారంభ లక్షణాల విషయానికి వస్తే.. మూత్రపిండ క్యాన్సర్ అత్యంత సాధారణ లక్షణం మూత్రంలో రక్తం రావడం. మూత్రంలో పింక్, ఎరుపు లేదా గోధుమ రక్తం కనిపించవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన కిడ్నీ క్యాన్సర్ సంకేతం. అలాగే కడుపు లేదా వెన్ను, ఇంకా వెనుక భాగంలో నొప్పి ఎక్కువుగా ఉంటే మూత్రపిండ క్యాన్సర్ లక్షణం. ఈ నొప్పి నిరంతరంగా లేదా అడపాదడపాగా ఉండవచ్చు. కిడ్నీ క్యాన్సర్ శరీరంలో అలసట, బలహీనతను కలిగిస్తుంది. మీరు వ్యాయామం లేకుండా బరువు కోల్పోతే అది కూడా కిడ్నీ క్యాన్సర్ సంకేతం కావచ్చు. కిడ్నీ క్యాన్సర్ యొక్క ఇతర లక్షణాల విషయానికి వస్తే.. అధిక రక్తపోటు, ఆకలి నష్టం, వికారం, వాంతులు, జ్వరం, రక్తహీనత ఉంటాయి. ధూమపానం చేసేవారిలో కిడ్నీ క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. అలాగే అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో కిడ్నీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు మూత్రపిండాల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మీ కుటుంబంలో ఎవరికైనా కిడ్నీ క్యాన్సర్ ఉంటే, మీ రిస్క్ కూడా పెరుగుతుంది. పాలీసిస్టిక్ కిడ్నీ వ్యాధి వంటి కొన్ని రకాల కిడ్నీ వ్యాధి కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాడ్మియం, ట్రైక్లోరెథిలిన్ వంటి కొన్ని రసాయనాలు కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

# కీళ్ల సమస్యలకు చెక్ పెట్టాలంటే..!

వయస్సు పెరగడం, జీవనశైలిలో మార్పులు వల్ల చాలా మంది ఈ రోజుల్లో కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వయస్సు పెరిగిన తర్వాత అనారోగ్య సమస్యలు రావడమనేది సాధారణమే. కానీ పోషకాలు లేని ఆహారం తీసుకోవడం వల్ల ఈ రోజుల్లో చాలామంది కీళ్ల సమస్యలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యల నుంచి అయిన విముక్తి చెందాలంటే ముఖ్యంగా చేయాల్సింది ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బాడీకి ఆరోగ్యాన్నిచ్చే ఆహారాలు తీసుకోకపోవడం వల్లే అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరు పోషకాలు ఉండే ఫుడ్ తీసుకోకపోవడం వల్ల ఎక్కువగా కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కీళ్ల సమస్యలకు జాగ్రత్త వహించకపోతే ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధులు బారిన పడాల్సి వస్తుంది. ఈ రోజుల్లో కొందరు యంగ్ ఏజ్‌లోనే కీళ్ల సమస్యల బారిన పడుతున్నారు. ఈ సమస్య వస్తే నడవడం, ఎక్కువ సమయం కూర్చోలేకపోవడం, తమ పనులు చేసుకోవడానికి కూడా చాలా కష్టం అవుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాయామం వంటివి చేయాలి. అయితే కీళ్ల సమస్యలు ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చో తెలుసుకోవాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారు పోషకాలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉండే పాలు, గుడ్లు, చేపలు తీసుకోవాలి. వారినికొకసారి అయిన చేపలను తినడం అలవాటు చేసుకోవాలి. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్ల సమస్యలను తగ్గించడంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. డైలీ వ్యాయామం చేయడం, వాకింగ్, యోగా, మెడిటేషన్ వంటివి చేస్తుండాలి. కీళ్ల సమస్యలు ఉన్నవారు చిప్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, నూడిల్స్, పోషకాలు లేనివి ఎక్కువగా తీసుకోకూడదు. ముఖ్యంగా ప్లాస్టిక్‌లో ఉన్న పదార్థాలను అసలు తినకూడదు. ఆర్టిఫిషియల్ స్విటెనర్ కూడా తినకూడదు. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు కీళ్ల సమస్యలు కూడా పెరుగుతాయి. కీళ్ల సమస్యలు ఉన్నవారు డాక్టర్ పరివేక్షణలో మందులు వాడటంతో పాటు సహజంగా కూడా కొన్ని నియమాలు పాటించాలి. ఇంట్లోనే పోషకాలు ఉండే ఆహారం తీసుకుంటూ శారీరక శ్రమపై కూడా ఇంట్రెస్ట్ చూపించాలి. బరువు ఎక్కువగా ఉంటే కీళ్ల సమస్యలు ఉన్నవారు కాస్త తగ్గడానికి ప్రయత్నించాలి. ఈ కీళ్ల సమస్యలు ఉంటే కొందరికి సరిగ్గా నిద్ర కూడా పట్టదు. దీంతో మానసికంగా కూడా ఇబ్బంది పడుతుంటారు. శరీరానికి సరిపడా నిద్రపోవాలి. ఎక్కడైతే కీళ్ల నొప్పులు ఉంటాయో అక్కడ హీటింగ్ ప్యాడ్‌ను పెట్టాలి. వేడి తగలడం వల్ల కీళ్ల నొప్పులు సమస్యలు తొందరగా తగ్గుతాయి. కూర్చోని యోగా, మెడిటేషన్ చేయాలి. ఇలాంటి నియమాలు పాటిస్తే కీళ్ల సమస్యలను ఈజీగా తగ్గించుకోవచ్చు. లేకపోతే నొప్పి అధికమయ్యే ప్రమాదం ఉంటుంది.



# వీటిని పచ్చిగా తింటున్నారా..

### అయితే మీరు డేంజర్‌లో పడినట్లే!

పచ్చి కూరగాయలు ఆరోగ్యానికి మంచివే. వీటిని డైలీ తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతుంటారు. అయితే కూరగాయల్లో క్యారెట్, బీట్‌రూట్ ఇలా కొన్నింటిని పచ్చిగా తింటారు. వీటిని పచ్చిగా తిన్నా కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే కొన్ని రకాల పదార్థాలను మాత్రం అసలు పచ్చిగా తినకూడదు. అలా తినడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఫిట్‌నెస్ పాటించేవారు గుడ్లు, పాలు వంటి వాటిని పచ్చిగా తింటారు. తెలియక కొందరు పచ్చిగా ఉండే పదార్థాలను తినడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పచ్చిగా తినడం వల్ల తినే ఫుడ్ జీర్ణం కాదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే పచ్చిగా తినకూడదని ఆహార పదార్థాలేంటి? వాటిని తినడం వల్ల కలిగే నష్టాలు ఏంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. బంగాళదుంపలు: వీటిని పచ్చిగా తింటేనే ఆరోగ్యమని కొందరు తింటుంటారు. అయితే వీటిని పచ్చిగా తినడం వల్ల ఆరోగ్యానికి చెడు జరుగుతుంది. పచ్చి బంగాళ దుంప తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అలాగే పచ్చి బంగాళ దుంపలో గ్లైకో ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి శరీరానికి హాని కలిగించడంతో పాటు అలెర్జీలకు దారితీస్తుంది. వీటిని పచ్చిగా కంటే వండుకుని తినడమే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు. చిక్కుడు కాయలు: చిక్కుడు కాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఉండే పోషకాల వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే వీటిని పచ్చిగా తినడం ఆరోగ్యానికి హానికరం. పచ్చిగా తినడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని వండి తింటేనే ఆరోగ్యం. లేకపోతే జీర్ణ సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. పచ్చి గుడ్లు, పాలు: కొందరు జిమ్‌కు వెళ్లే వాళ్లు పచ్చి గుడ్లు, పాలను తింటారు. సాధారణంగా ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. కానీ పచ్చి గుడ్లు, పాలను తీసుకోవడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. వీటిని తింటే అనారోగ్య సమస్యల బారిన పడతారు. పాలను మరిగించకుండా తాగితే పాలలోని బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు, అలెర్జీ, చర్మ సమస్యలు కూడా వస్తాయి. గుడ్లు ఉడికించి తినడమే ఆరోగ్యానికి మంచిది. డైలీ ఉడికించి తింటేనే బలంగా ఉంటారు. మెలకలు: మెలకెత్తిన గింజలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఇందులోని పోషకాలు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది. అయితే కొందరు వీటిని పచ్చిగానే తింటారు. ఇలా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెలకెత్తిన గింజలను వేడి చేయకుండా పచ్చిగా తింటే అందులోని పోషకాలు శరీరానికి అందవు. కాబట్టి స్టీమ్ చేసి లేదా ఉడికించి మాత్రమే మెలకెత్తిన గింజలను తీసుకోండి.



# ప్రతిరోజు పరగడుపున ఈ ఆకు నమిలితే..!

మన చుట్టూ దొరికేటువంటి ఆకుకూరలలో, కాయగూరలలో చాలా పోషకాలు ఉన్నవి.. అలా మనకి దొరికేటువంటి వాటిలో జామ ఆకులు కూడా ఒకటి. ప్రతిరోజు ఉదయం పరగడుపున ఎవరైనా సరే ఈ ఆకుని నమ్మడం వల్ల మెరుగైన ఫలితాలు లభిస్తాయట.. ముఖ్యంగా జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు వీటిని నమలడం వల్ల ఉపశమనం పొందుతారని జామ ఆకుల టీ తాగడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయట. ముఖ్యంగా డయేరియాతో ఇబ్బంది పడేవారు జామ ఆకు టీ తాగితే సమస్యను తగ్గించుకోవచ్చుట. జామ ఆకులలో ఉండేటువంటి ఖనిజాలు విటమిన్స్ శరీరానికి చాలా పోషకాలను అందిస్తాయి. ముఖ్యంగా ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ప్రోటీన్స్విటమిన్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. ఎప్పుడైనా సరే జామ ఆకు టీను తాగడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో జామ ఆకును తాగితే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. ఈ జామ టీ తాగడం వల్ల బేబీ కంట్రోల్లో ఉంటుందట. అలాగే శరీరంలో మెటబాలిజం రేటు కూడా తగ్గిపోతుందని.. గర్భిణీ స్త్రీలకు జామ ఆకుల టీ కానీ , జామ ఆకులను తగకపోవడం మంచిదట. జామ ఆకులలో ఎక్కువగా యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ ,మైక్రోబియల్స్ వంటివి ఉంటాయి ఇవి రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిని సైతం అదుపులో ఉంచేలా చేస్తాయి. ఈ జామ ఆకులను నీటిలో వేసి బాగా మరిగించి ఆ తర్వాత ఆ నీటిలోకి కాస్త తేనె, నిమ్మకాయను పిండుకొని తాగితే.. కడుపులో ఉన్న చెడు మలినాలన్నీ కూడా బయటికి వచ్చేస్తాయట. జామ ఆకుల టీని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరబడమే కాకుండా ముఖంపై ఉండే మచ్చలు కూడా పోగొట్టేలా చేస్తుంది.



# మెంతి ఆకుకూరతో.. ఆ సమస్యలన్నీ పరార్..




ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి ఒక్కరిని పట్టిపీడించే సమస్య డయాబెటిస్ సమస్య.. చిన్న పెద్ద తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారి బారిన పడుతూ ఉన్నారు. దీంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యము..ఇందుకోసం మన జీవనశైలి ఆహార విషయంలో కూడా చాలా మార్పులు చేసుకోవాలంటు ఆరోగ్య నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. డయాబెటిస్ బాధ్యతలు మెంతుకూరను తమ ఆహారంలో చేర్చుకున్నట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని తెలియజేస్తున్నారు. నిజానికి మధుమేహ గ్రహస్తులకు మెంతి ఆకుకూర అనేది గొప్ప ఆహారం. మెంతి ఆకుకూరను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం. మెంతి ఆకుకూరలో యాంటీ డయాబెటిస్ గుణాలు చాలా పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా మెంతి గింజలలో కూడా ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయట. అందుకు సంబంధించి సౌదీ అరేబియాలో ఒక విశ్వవిద్యాలయంలో పరిశోధనలో ఈ విషయాలు బయటపడ్డాయట. ఇందులో యాంటీ కాన్సర్, యాంటీ పరాసిటిక్, హైపో కొలస్ట్రాలేమిక్, యాంటీ డయాబెటిక్, యాంటీ ఫెర్టిలిటీ ఇతరత్ర లక్షణాలు మెంతి ఆకులలో చాలా ఉన్నాయని తెలియజేశారు. ప్రతిరోజు ఆహారంలో ఈ ఆకుకూరను చేర్చుకోవడం వల్ల ప్రోటీన్స్ ఫైబర్ వంటివి పుష్కలంగా శరీరానికి అందుతాయట. మధుమేహంలో మెంతి ప్రయోజనాలు విషయానికి వస్తే టైప్-1, టైప్-2 డయాబెటిస్ కి జీర్ణక్రియ లక్షణాలను తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుందట. దీనివల్ల రోగులు రక్తంలో ఉండే చక్కెర స్థాయిని సైతం తగ్గించేలా చేస్తుంది.టైప్ -1 డయాబెటిస్ రోగులు ప్రతిరోజు ఆహారంలో 100 గ్రాముల మెంతి పొడిని గింజలను తీసుకున్నట్లు అయితే చెడు కొలెస్ట్రాల్, ఎల్ డి ఎల్, తగ్గుతుందని పరిశోధకులు ఇటీవల తెలియజేశారు. మెంతిలోని ఉండే యాంటీ వైరల్ వల్ల గొంతు నొప్పి నుంచి వెంటనే ఉపశమనాన్ని కలిగిస్తాయట. అలాగే జుట్టు రాలే వాళ్లకు కూడా పెరిగేలా చేస్తుందని మలబద్ధక సమస్య, మూత్రపిండ వ్యాధి, పేగు ఆరోగ్యం, లైంగిక సమస్యలు ఇతరత్రా వాటిని మెంతి ఆకుకూరలు ప్రభావితం చేస్తాయట.. ఈ మెంతి ఆకులతోనే కాకుండా నీరు, చట్నీ, ఫ్రై చేసుకుని తిన్నా కూడా పలు రకాల వాటిల్లో వేసుకొని తిన్నా కూడా ఉపయోగం ఉంటుందట.

# ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారా !



వారంలో ఆదివారం రోజు సూర్య భగవానునికి అంకితం చేయబడింది. ఈ రోజున సూర్య భగవానున్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిష్ఠగా పూజించడం వల్ల అనేక ఫలితాలు కలుగుతాయి అని చెబుతున్నారు.అదేవిధంగా ఆర్థిక సమస్యలతో బాధపడేవారు ఆదివారం రోజు కొన్ని రకాల పరిహారాలు పాటిస్తే మంచి ఫలితాలను పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఇంతకీ ఆదివారం రోజు ఏం చేయాలి ఏం చేయకూడదు అన్న విషయానికి వస్తే.. ఆదివారం రోజు ఉదయాన్నే సూర్యభగవానుడికి నీటిని సమర్పించాలట. దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. అందుకే ఉదయాన్నే స్నానం చేసిన తర్వాత సూర్యదేవునికి నీటిని సమర్పించాలని చెబుతున్నారు. అదేవిధంగా ఆదివారం రోజు మీ ప్రధాన ముఖ ద్వారం వద్ద నెయ్యి దీపాన్ని వెలిగించాలని చెబుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల సూర్య భగవానుడి అనుగ్రహంతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే ఆదివారం రోజు ఎక్కడికైనా పనిమీద బయటకు వెళ్ళేటప్పుడు ఎర్రచందనం తిలకాన్ని పెట్టుకోవడం వల్ల అంతా మంచే జరుగుతుందట. ఈ విధంగా చేయడం వల్ల చేపట్టిన అన్ని కార్యక్రమాలలో విజయం సాధించవచ్చు అని చెబుతున్నారు. ఆదివారం నాడు ఎరుపు రంగు దుస్తులు ధరించాలనే నియమం ఉంది. ఎందుకంటే ఈ రోజు ఎరుపు రంగు దుస్తులను ధరించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయట. అలాగే సూర్య భగవానుడిని ప్రసన్నం చేసుకోవాలి అనుకున్న వారు ఆదివారం రోజు సూర్య దేవుడికి బెల్లం, పాలు,బియ్యం, ఎరుపు వస్త్రాలను సమర్పించాలని చెబుతున్నారు. ఆ తర్వాత వాటన్నింటినీ నిస్సహాయకులకు, అలాగే వాటి అవసరము ఉన్నవారికి దానం చేయడం వల్ల అనుకున్న పనులను నెరవేరడంతో పాటు మీ పనుల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే అవి తొలగిపోతాయని చెబుతున్నారు. వీలైతే ఆదివారం నాడు పవిత్ర నదికి వెళ్లి అందులో బెల్లం, బియ్యం కలిపి ప్రవహించే నదిలో వెయ్యాలట. ఇలా చేయడం వల్ల ఆగిపోయిన పనులన్నీ పూర్తవుతాయని చెబుతున్నారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడడం కోసం ఆదివారం రోజు సూర్య భగవానుడితో పాటుగా లక్ష్మీదేవిని ఊహించాలట. ఇద్దరు దేవుళ్ళకు సంబంధించిన మంత్రాన్ని 108 సార్లు జపించాలని, ఈ పరిహారం పాటిస్తే లక్ష్మీ అనుగ్రహంతో పాటు సూర్య భగవానుడు అనుగ్రహం కూడా కలుగుతుందని చెబుతున్నారు.

## వెస్టన్ దుస్తులు వేసుకోవడానికి ఇబ్బందిపడుతున్నారా?



ఓ ఏజ్ వచ్చాక అమ్మాయిలంతా లోదుస్తులు ధరిస్తారు. ఇవి శరీర విసర్జనల వల్ల బయటి దుస్తులను మురికిగా లేదా పాడవకుండా ఉంచడంలో మేలు చేస్తాయి. అంతేకాకుండా శరీరాకృతిని పెంచుతాయి. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు శరీరం వెచ్చగా ఉండేలా చేస్తాయి. అయితే ఇటీవల చాలా మంది వన్ పీస్ పొట్టి డ్రెస్సెస్ ధరించడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. వెస్టన్ డ్రెస్సెస్ కు మంచి క్రేజ్ ఉంది. ఇవి వేసుకుంటే అమ్మాయిలు మంచి లుక్‌తో కనిపిస్తారు. పదిమందిలో అందంగా, క్యూట్‌గా మెరిసిపోతారు. కానీ కొంతమంది అమ్మాయిలు ఈ పాశ్చాత్య దుస్తులు వేసుకోవడానికి ఇబ్బంది పడుతుంటారు. ఎందుకంటే వీటి కోసం లోదుస్తుల్ని ప్రత్యేకంగా కొనాల్సి ఉంటుంది. కాగా ఎలాంటి లోదుస్తులు ధరించాలో ఇప్పుడు చూద్దాం.. లాంగ్ కామిసోల్ ఉత్తమ ఎంపిక...అమ్మాయిలు వన్ పీస్ డ్రెస్ వేసుకోవాలంటే లాంగ్ కామిసోల్ ఉత్తమ ఎంపిక. వీటిని ఫ్యాబ్రిక్ తో తయారు చేస్తారు. లాంగ్ కామిసోల్ లోదుస్తుల్ని వాడితే శరీర ఆకృతి కూడా అందంగా కనిపిస్తుంది. కాస్త పొట్టిగా ఉండేవి లేదా మోకాలు పొడవుంటే స్కర్ట్స్ ధరించినప్పుడు లోపల లాంగ్ కామిసోల్ వేసుకుంటే సౌకర్యవంతంగా ఉంటుంది. ట్యూబ్ క్రాప్ టాప్..అయితే కొన్ని రకాల దుస్తులకు కామిసోల్ వేసుకోరు కాబట్టి మీ వార్డ్ రోబ్‌లో ట్యూబ్ క్రాప్ టాప్ తప్పక ఉండాల్సిందే. పలు రకాల షర్టులకు, టాప్స్, హాఫ్ షోల్డర్ కు, స్లీవ్ సన్నగా ఉండే రకాలు ఉంటాయి. మంచి కవరేజీ ఇచ్చేందుకు ఈ ట్యూబ్ క్రాప్ టాప్ తప్పక వాడండి. నెక్ డీప్ ఉన్నా లేకున్నా ఎలాంటి ఇబ్బంది ఉండదు. కామిసోల్స్.. వెస్టన్ దుస్తులు వేసుకున్నప్పుడు కామిసోల్స్ బెస్ట్ ఎంపిక అని చెప్పుకోవచ్చు. వెస్టన్ టాప్స్, కుర్తాలు చాలా వరకు అయితే నెట్ డిజైన్లు లేదా లేసులతో వస్తాయి.. కాగా బ్రా ధరిస్తే అస్సలు కంఫార్ట్ గా ఉండదు. కాగా కామిసోల్స్ వాడితే సౌకర్యవంతంగా ఉంటుంది. వీటిలో న్యూడ్ రంగు క్యామిసోల్స్.. అంటే చర్మం కలర్ ఉంటాయి. అవి వేసుకుంటే లోదుస్తులు కనిపించవు. బ్రా ఆకారం కూడా కనిపించకుండా ఉంటుంది.

## వాస్తు ప్రకారం ఉసిరి చెట్టును ఏ దిశలో నాటాలి?

హిందువులు ఎన్నో రకాల మొక్కలను దేవతలుగా భావించి పూజలు చేస్తూ ఉంటారు. అటువంటి వాటిలో జిల్లేడు,రావి,వేప మొక్కలతో పాటు ఇంకా చాలా మొక్కలు కూడా ఉన్నాయి.వాటిలో ఉసిరి చెట్టు కూడా ఒకటి. ముఖ్యంగా కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేకంగా పూజలు చేస్తూ ఉంటారు. అలాగే ఉసిరికాయల్లో ప్రత్యేకంగా దీపాలను కూడా వెలిగిస్తూ ఉంటారు. ఉసిరి చెట్టు కూడా మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. అలాంటి మంచి ప్రయోజనాలు కలిగిన ఉసిరి చెట్టును ఇంట్లో ఒక దిశలో నాటితే అంతా మంచే జరుగుతుందని పండితులు చెబుతున్నారు. మరి ఏ దిశలో నాటాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉసిరి చెట్టును విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ చెట్టును, దీని కాయను విష్ణువుకు ఇష్టమైనదిగా భావిస్తారు. కార్తీక మాసంలో శుక్ల పక్షం తొమ్మిదవ రోజును ఉసిరి నవమి అని కూడా అంటారు. ఈ రోజు విష్ణు మూర్తిని, లక్ష్మీ దేవిని, ఉసిరి చెట్టును ఖచ్చితంగా పూజిస్తారు. అంతేకాదు ఈ రోజు మీరు ఉసిరి చెట్టు నీడలో కూర్చుని అన్నం తింటే మీకున్న ఎన్నో రోగాల నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. అలాగే వ్యక్తులు చేసిన పాపాలన్నీ కూడా నశిస్తాయని నమ్ముతారు. ఇకపోతే వాస్తు ప్రకారం ఉసిరి మొక్కను ఏ దిశలో నాటాలి అన్న విషయానికి వస్తే.. ఇంటికి ఉత్తరం లేదా తూర్పు దిశలో ఉసిరి చెట్టును నాటాలట. ఈ దిశలో ఉన్న ఉసిరి చెట్టును చాలా పవిత్రంగా భావిస్తారు. అలాగే ఇది ఇంటికి మంచిది అని చెబుతున్నారు. అలాగే ఉసిరి చెట్టును క్రమం తప్పకుండా పూజించడం వల్ల ఇంట్లో దేవతలు, దేవుళ్లు ఉంటారట. ఉసిరి చెట్టును ఇంట్లో నాటడం వల్ల క్రమం తప్పకుండా ఆ చెట్టుకు నీరు పోసి పూజలు చేయడం వల్ల కుటుంబంలో సంతోషం శ్రేయస్సు ఉంటాయని చెబుతున్నారు. అలాగే ఇంట్లో నెగటివ్ ఎనర్జీ తొలగిపోయి ఇంట్లోకి సంపద మార్గం వస్తుందని చెబుతున్నారు.




# జీతం కాదు జీవితం ముఖ్యం




ఎంత ఎక్కువ సంపాదిస్తే సొసైటీలో అంత రెస్పెక్ట్. బంధువులు, స్నేహితుల దగ్గర గొప్ప. అందరికీ బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బు మాత్రమే ఇంపార్టెంట్ కానీ సదరు ఉద్యోగి అనుభవించే ఒత్తిడి గురించి పట్టించుకునే ఛాన్సే లేదు. కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ అందరు కూడా శాలరీ ఎంత అనే అడుగుతారు తప్ప సంతోషంగా ఉన్నావా అని అడిగేనాథులే ఉండరు. ఉద్యోగులు కూడా ఎంత స్ట్రెస్ అనుభవించినా.. ఇంట్లో, సొసైటీలో పరపతి, పరువు అంటూ మానసికంగా స్ట్రగుల్ అవుతూనే ఉంటారు. వర్క్ ప్లేస్ లో తలకు మించిన భారం మోస్తూ మానసికంగా కుమిలిపోతుంటారు. అయితే ఈ పరిస్థితిలో మార్పు వస్తున్నట్లు కనిపిస్తుందని అంటున్నారు నిపుణులు. యూత్ జీతం కన్నా జీవితమే ముఖ్యమనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నారు. బ్యాంక్ బ్యాలెన్స్ పెంచేసుకోవడం కన్నా ఆరోగ్యం విషయంలో బాగుండటమే బెటర్ అనుకుంటున్నారు. అందుకే నెలకు పది లక్షలు ఇచ్చి భుజాల మీద మోయలేని భారాన్ని అందించే జాబ్స్ కన్నా స్వేచ్ఛగా తమ లైఫ్ ను తమకు నచ్చినట్లుగా అనుభవించే ఉద్యోగలకే ఓటు వేస్తున్నారు. జీతం తక్కువైనా పర్లేదు వ్యక్తిగత జీవితం కంపెనీకి హ్యాండ్ ఓవర్ చేసేందుకు సిద్ధంగా లేమని చెప్తున్నారు. దాదాపు 75% మంది భారతీయ యువకులు ఇదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. నేటి భారత యువత ఈ విధంగా కెరీర్ టార్గెట్స్ రీడిఫైన్ చేస్తున్నాయని అంటున్నాయి.అధిక జీతం ఇచ్చే కంపెనీలు ఉద్యోగులను ఎక్కువ పనిగంటలకు డిమాండ్ చేస్తున్నాయి. అంటే మనీ విషయంలో మహాగొప్పగా ఉన్న డిమాండింగ్ వర్కింగ్ హవర్స్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అందుకే హైయెస్ట్ శాలరీల కన్నా వర్క్ - లైఫ్ బ్యాలెన్స్ కే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. డబ్బు ప్రతీది ఇవ్వలేదని గుర్తిస్తూ.. అనువైన పని వాతావరణం, వ్యక్తిగత సమయం, శ్రేయస్సును విలువైనదిగా భావిస్తున్నారు. జీతం మాత్రమే తమ విజయం కాదని.. అంతకు మించిన జీవితమే అసలైన సక్సెస్ అనే నిర్ణయానికి కట్టుబడి ఉంటున్నారు. ఈ మార్పు పరిపక్వ శ్రామిక శక్తిని సూచిస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగుల మారుతున్న ఆలోచనకు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని ఎత్తి చూపుతుంది. లింక్డ్ఇన్ సర్వే ప్రకారం, 75% భారతీయ యువత జీతం కంటే పని-జీవిత సమతుల్యతకు ప్రాధాన్యతనిస్తూ.. ఈ ట్రెండ్ కొనసాగిస్తున్నారని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా 60% మంది నిపుణులు ఎక్కువ గంటల కారణంగా బర్న్అవుట్‌ను అనుభవిస్తున్నారని.. అందువల్లే ఈ మార్పు మొదలైందని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. ఈ ధోరణి పరిపక్వత చెందుతున్న శ్రామిక శక్తిని సూచిస్తుంది, విజయం సంపూర్ణమైనదని గుర్తిస్తుంది. ఉద్యోగి శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ కంపెనీలు ఈ మార్పుకు ప్రతిస్పందించాలని అంటున్నారు నిపుణులు. యువత విజయాన్ని పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తున్నందునా.. భారతదేశ శ్రామిక శక్తి మరింత సమతుల్యంగా, ఉత్పాదకతతో, సంతృప్తికరంగా మారుతుంది. కాబట్టి సౌకర్యవంతమైన పని ఏర్పాట్లను అవలంబించే, శ్రేయస్సు సంస్కృతిని పెంపొందించే, వ్యక్తిగత వృద్ధిని ప్రోత్సహించే కంపెనీలు మాత్రమే అత్యుత్తమ ప్రతిభను పొందగలవు. నిలుపుకోగలవు. కాబట్టి ఇప్పటికైనా కంపెనీలు జాగ్రత్త పడాలి. వర్క్ ఎన్విరాన్మెంట్, ఎంప్లాయిూస్ వెల్నెస్ పై దృష్టిపెట్టాలి.

## మార్స్‌పై మంచుకింద జీవం ఉనికి!



అంతరిక్షం గురించి మనకు ఇప్పటికే అనేక విషయాలు తెలిసినప్పటికీ ఇంకా తెలియనివి కూడా చాలానే ఉంటాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ అన్వేషణలో భాగంగానే నిరంతర పరిశోధనలు కొనసాగిస్తున్నారు. వివిధ గ్రహాల ఉనికి, స్వభావం, వాటిపై జీవలజాలం వంటి అంశాలపై ఇప్పటికే ఓ అవగాహన ఉంది. కాకపోతే భూమిపై తప్ప మిగతా గ్రహాల్లో జీవం ఉన్నట్లు ఇప్పటి వరకైతే ఎలాంటి ఆధారాలు లభించలేదు. కాకపోతే అంగారక గ్రహంపై ఒకప్పుడు జీవజాలం ఉండి ఉండి ఉండవచ్చునని, కాలక్రమంలో అది అంతరించిపోయి ఉండవచ్చునని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తుంటారు. ఈ విషయాన్ని కనుగొనేందుకు పరిశోధకులు కూడా ఎన్నో ఏండ్ల నుంచి ప్రయత్నిస్తున్నారు. రీసెంట్ స్టడీలో భాగంగా నాసాకు చెందిన కొంతరు శాస్త్రవేత్తలు మరోసారి కంప్యూటర్ మోడలింగ్ టెక్నాలజీ ద్వారా మార్స్‌పై పరిస్థితిని గమనించారు. కాగా ఇక్కడ గడ్డ కట్టిన మంచు లోపలికి సూర్యకిరణాలు ప్రసరిస్తున్నాయని, కాబట్టి ఈ మంచు ఫలకాల కింద నీరు, అందులో ఆల్గే, ఫంగీ, మైక్రోస్కోపిక్, సియానో బ్యాక్టీరియా వంటివి డెవలప్ అయి ఉండవచ్చునని వారు అంచనాకు వచ్చారు. అలాగే అంగారకుడిపై గల మంచు ఫలకాల్లో రెండు రకాలవి ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అందులో ఒక రకం ఘనీభవించిన నీటివల్ల ఏర్పడినవి కాగా, రెండవ రకం గడ్డకట్టిన కార్బన్ డై ఆక్సైడ్‌తో నిండి ఉన్నట్లు పేర్కొంటున్నారు. అలా మంచు గడ్డకట్టిన కాలంలో అందులోని దుమ్ము, ఇతర పదార్థాలు కూడా ఘనీభవించి ఉంటాయని, అందుకే మార్స్‌పై గల మంచు సూర్య కిరణాలను ఈజీగా గ్రహిస్తోందని సైంటిస్టులు అంటున్నారు. దీనినిబట్టి అంగారకుడి ఉపరితలం నుంచి మంచు ఫలకాల కింద దాదాపు 9 అడుగుల లోతులో నీటి ప్రవాహం ఉండవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తాజా అధ్యయనం కూడా అంగారకుడిపై మంచు ఫలకాల కింద నీరు, అందులో సూక్ష్మజీవులు ఉండవచ్చునని ప్రతిపాదించగా దీనిపై అమెరికా స్పేస్ ఏజెన్సీ(నాసా) వివరణ ఇచ్చింది. ఏంటంటే.. మార్స్‌పై జీవం ఉనికికి సంబంధించిన ప్రతిపాదనలే తప్ప కచ్చితమైన ఆధారలేవీ ఇంకా లభించలేదని పేర్కొన్నది.

## లవరే కదా అని అలాంటి మెసేజ్‌లు చేస్తే..!



ఒకప్పుడు ప్రేమంటే.. ఏ కాలేజీలోనో, బస్టాపులోనో, సుదీర్ఘ పరిచయం తర్వాతో పుట్టేదని చెప్తారు. కానీ ఇప్పుడంత రిస్క్ అవసరం లేదు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లోనూ ప్రేమలు చిగురిస్తున్నయ్. హాయ్.. హాలో మాటలతో ప్రారంభమైన పరిచయాలు కాస్త.. లవ్ ప్రపోజల్స్ దాకా వెళ్తున్నాయ్.. ఇదంతా పక్కన పెడితే సాధారణంగా ప్రేమికులు డైలీ మెసేజ్‌లు చేసుకోవడం ఈ రోజుల్లో చాలా కామన్. అయితే కొన్ని సందర్భాల్లో ఈ మెసేజ్‌లే వారిలో ప్రేమ వైఫల్యాలనికి లేదా బ్రేకప్‌లకు కారణం అవుతున్నాయని నిపుణులు అంటున్నారు. అలాంటి విషయాలేమిటి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తున్నారు. కారణాలేమైనా ప్రస్తుతం చాలా మంది లవర్స్ కాల్ చేసి మాట్లాడుకోవడం కంటే.. ఛాటింగ్‌లకే ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారు. ప్రేమికుల్లో సహజంగానే ఒక విధమైన భావోద్వేగ సంబంధం ఉంటుంది. ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలనే తపన కనిపిస్తుంది. ఇక్కడే కొందరు పొరపాట్లు చేస్తున్నారు. అవతలి వ్యక్తిపై అతి ప్రేమ లేదా ఇంకేదో తెలుసుకోవాలన్న తపన కాస్త వ్యసనంగా మారుతోంది. ఛాటింగ్ చేస్తున్నప్పుడు అవతలి వ్యక్తిని ఏం అడగాలో, ఏ విషయాలు వారిని హర్ట్ చేస్తాయో అని కూడా ఆలోచించకుండా ఠక్కుమని ఓ మెసేజ్ పెట్టేయడం చేస్తుంటారు. కానీ ఇదే కొందరి విషయంలో మనస్పర్థలకు, బ్రేకప్‌లకు దారితీస్తోంది. కాబట్టి మీరు చేసే మెసేజ్ మీ లవర్ మనో భావాలు దెబ్బతినకుండా చూసుకోవాలంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మీరు మెసేజ్ చేస్తారు. అవతలి వ్యక్తి నుంచి వెంటనే రిప్లై రాకపోతే ఏవైనా కారణాలు ఉండవచ్చు. కానీ ఇది అర్థం చేసుకోకుండా క్షణికావేశానికి లోనవుతారు. తర్వాత అనుమానించడం మొదలు పెడతారు. ‘ఎందుకు రిప్లయ్ ఇవ్వలేదు?, ఏం చేస్తున్నావ్..? నాకంటే ముఖ్యమైన పనా?’ అంటూ పదే పదే ప్రశ్నలతో విసుగెత్తిస్తారు. ఈ ధోరణివల్ల అవతలి వ్యక్తి భరించలేక బ్రేకప్ చెప్పేస్తున్న సంఘటనలో ఈ రోజుల్లో చాలానే జరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి అనవసర తాపత్రయాలు, ఆందోళనలు, అనుమానాల విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు. ప్రేమికులు ఛాటింగ్ సందర్భంగా తమ ఫీలింగ్స్, ఆలోచనలు వ్యక్తీరించేందుకు ఎమోజీలు పంపుతుంటారు. మీరు అదే చేస్తుంటే గనుక జాగ్రత్త. ఎందుకంటే మీ ప్రియురాలు లేదా ప్రియుడి మనస్సును హర్ట్ చేసేవి ఉంటే గనుక వెంటనే అవతలి వ్యక్తి బ్రేకప్ నిర్ణయం తీసుకోవడం ఈ రోజుల్లో పెద్ద విషయం కాదు. కాబట్టి ఎదుటి వారి మనోభవాలను పట్టించుకోకుండా అపార్థాలు, పెడర్థాలకు దారితీసే ఎమోజీలు పంపితే చిక్కుల్లో పడతారు. మొత్తానికి ఇద్దరికీ నచ్చే బెస్ట్ అండ్ స్వీట్ కమ్యూనికేషన్ ఉండాలి తప్ప ఛాటింగ్‌లోనూ మీ వన్‌సైడ్ నియంతృత్వాన్ని ప్రదర్శిస్తే అవతలి వ్యక్తి నుంచి ‘బ్రేకప్’ అనే రిప్లయే వస్తుంది మరి!